
Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 122 | బుధవారం 8 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## బీహార్ ఎన్నికలు.. కాంగ్రెస్ కీలక భేటీ




**హైదరాబాద్– సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం ఖరారైన విషయం తెలిసిందే. నవంబర్ 6,11 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈక్రమంలో ఆయా పార్టీలు గెలుపు గుర్రాలపై దృష్టి సారించాయి. వివిధ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై మల్లాగుల్లాలు పడుతున్నాయి. బహుముఖ పోటీ ఉన్న స్థానాల్లో ఆయా పార్టీలు.. అభ్యర్థుల సామర్థ్యంపై ఇప్పటికే రహస్యంగా సర్వేలు కూడా చేయించాయి. జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలు కూడ ముందస్తు ప్రచారం చేపట్టిన విషయం తెలిసిందే. ప్రధాన మంత్రి మోడీ అనేక సార్లు బీహార్ రాష్ట్రంలో పర్యటించారు. ఓటర్ అధికార్ యాత్రతో కాంగ్రెస్, రాష్ట్రయ్ జనతా దళ్ పార్టీలు ఆ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాయి.


- మిగతా 2లో..



## విద్యార్థినీలను పరామర్శించిన షర్మిల

**విశాఖపట్నం– సూర్య వాస్తవం, అక్టోబర్ 7::** రెండు రోజుల క్రితం పచ్చకామెర్లతో బాధపడుతున్న పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినీలను కెజిహెచ్ కు తరలించిన సంగతి తెలిసిందే. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలను ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం పరామర్శించారు.

## ఏపీలో 'స్క్రబ్‌టైఫస్' కే కలకలం



**నెల్లూరు – సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** ఆంధ్రప్రదేశ్‌లో 'స్క్రబ్ టైఫస్' కేసులు కలకలం రేపుతున్నాయి. నల్లిని పోలిన చిన్న కీటకం కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. ముఖ్యంగా చిన్న పిల్లలపై దీని ప్రభావం అధికం. జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి వంటి లక్షణాలుంటాయి.

- మిగతా 2లో..

## చేశాం... చెప్పుకోలేకపోయాం




**కడప– సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** మేం చేసింది చెప్పుకోలేకపోయాం. ప్రజలకు అన్నీ చేశాం కానీ? వాటిని ప్రచారం చేసుకోలేకపోయాం.. ఇటీవల జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణుల వద్ద వ్యక్తం చేసిన బాధ ఇది. అయితే ఆయన బాధకు కారణం కూటమి ప్రభుత్వం చర్యలు. ఒకవైపు అభివృద్ధి చేస్తోంది. మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎక్కడా ఆర్భాటం చేయడం లేదు. కానీ ప్రజల్లోకి కూటమి ప్రభుత్వం పనులు వెళుతున్నాయి. ప్రజల నుంచి సానుకూలత వస్తోంది. అలాగని వైసీపీ మాదిరిగా వాలంటీర్లు లేరు. ఐ ప్యాక్ లాంటి టీం కూడా లేదు. అయినా సరే కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి వెళ్తున్నాయి. దీనిని చూసి జగన్మోహన్ రెడ్డి తలలు పట్టుకుంటున్నారు. అయితే అప్పటికీ, ఇప్పటికీ ఆయన తేడా గుర్తించలేకపోవడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోటు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వాలంటీర్లు ఉండేవారు. ప్రతి 50 కుటుంబాల బాధ్యతలను చూసేవారు. వారే ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేసేవారు. చక్కటి చిరునవ్వుతో లబ్ధిదారులను పలకరించేవారు. అయితే ఆ పింఛన్ అందిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. అసలు ప్రజా ప్రతినిధులతో సంబంధం లేదని.. వాలంటీర్ల చొరవతోనే తమకు పింఛన్లు అందుతున్నాయని భావించేవారు లబ్ధిదారులు. అస్సలు పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు, మంత్రుల జోక్యం ఉండేది కాదు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అలా కాదు. సీఎం చంద్రబాబు ప్రతినెలా ఒకటో తేదీన ఏదో ఒక జిల్లాకు వెళు_న్నారు. స్వయంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రుల సైతం ప్రజల్లోకి వెళ్లి పింఛన్లు అందించగలుగుతున్నారు. తద్వారా సంక్షేమ పథకాలు బాగానే అమలు చేస్తున్నామని.. బాధ్యతగా పర్యవేక్షిస్తున్నామని ప్రజలకు సంకేతాలు పంపగలుగుతున్నారు. ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడంలో కూటమి ప్రభుత్వం సక్సెస్ అయ్యింది.

విజయవాడలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటోల్లోనే ప్రయాణించి వేదిక వద్దకు చేరుకున్నారు. వేలాది మంది ఆటో డ్రైవర్ల సమక్షంలో పథకాన్ని ప్రారంభించారు. వీలున్నంతవరకు ఎటువంటి హడావిడి లేకుండా.. ఆటో డ్రైవర్లతో మమేకం అయ్యారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు, నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ఏదో చేస్తుందన్న ఆలోచనను ప్రజల్లోకి పంపగలిగారు. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం తాము ఎన్నో చేశామని.. చెప్పుకోలేకపోయామన్న బాధ వెనుక.. కూటమి ప్రభుత్వ చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అప్పట్లో ప్రభుత్వ పథకం అమలు చేసిన క్రమంలో మీడియాకు ప్రకటనలు ఇచ్చేవారు. వాలంటీర్లతో పని పూర్తి చేయించేవారు. తాను మాత్రం తాడేపల్లిలో బటన్ నొక్కేవారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రులకు, ముఖ్య నాయకులకు ఎటువంటి పని లేకుండా చేసేవారు. ఆ విషయాన్ని మరిచి తాము అన్నీ చేశామని.. కానీ చెప్పుకోలేకపోయామన్న బాధ పడుతున్నారు. కానీ అసలు విషయాన్ని గ్రహించారు కానీ.. ఆయన ఎట్టి పరిస్థితుల్లో చెప్పుకోలేరు.

## కోనసీమలో కొబ్బరి చెట్లు ఏమౌతున్నాయి..

**కాకినాడ – సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** కోనసీమ పేరు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది పచ్చని కొబ్బరి చెట్లు. రోడ్డు.. ఆ రోడ్డుకు ఇరువైపులా ఉండే కోబ్బరి చెట్లు.. వాటి మధ్యన ప్రయాణం.. మనసుకు ఓ ప్రశాంతత. కానీ కోనసీమలో ఇప్పుడు ఆ కొబ్బరి చెట్లు కనుమరుగువతున్నాయి. కన్నకొడుకులా పెంచుకున్న ఆ కొబ్బరి చెట్లు వాడిపోతున్నాయి.. ఆ తర్వాత కూలిపోతున్నాయి. దీంతో ఆ రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. అసలింతకీ.. కొబ్బరి చెట్లు ఎందుకు కూలుతున్నాయి? దానికి కారణం ఏంటి? అసలేం జరుగుతోంది? సముద్రపు నీరు చేరడంతో కుళ్లిపోతున్న కొబ్బరి చెట్లు.. కోనసీమలోని కొబ్బరి చెట్లు చనిపోతుండటంతో ఇప్పుడు ప్రత్యక్షంగా 10 గ్రామాలు.. పరోక్షంగా 20 గ్రాముల రైతులు నష్టపోతున్నారు. దీనికి కారణం శంకర గుప్తం డ్రైనేజీ. వైనతేయ నదీ పాయలో సముద్రం పోటు సమయంలో వచ్చిన నీరు శంకర గుప్తం డ్రైనేజీ ద్వారా చింతలపూడి గ్రామం వరకు వెనక్కి రావడంతో కొబ్బరి తోటలలో ఆ సముద్రపు నీరు నిలిచిపోతుంది. శంకరగుప్తం మేజర్ డ్రైనేజీ వైనతేయ నది లింక్ ఉంది. శంకరగుప్తం డ్రైయిన్‌కి ప్రధానంగా నాలుగు లింక్ డ్రైనేజీలు ఉన్నాయి. ఒకటి అంతర్వేది, రెండు వేప చెట్టు డ్రెయిన్, పోలవరం డ్రెయిన్, నాలుగు ముత్యాల పేట డ్రెయిన్. ఈ నాలుగు డ్రెయిన్‌ల నుంచి వచ్చే నీరు వల్ల గ్రామాలు దెబ్బతింటున్నాయి. దీనికి అధ్యయనం చేయడానికి హార్టికల్చర్, అగ్రికల్చర్, బి డబ్ల్యూ టి, స్కాలర్స్, ఫిలాసఫర్స్, సైంటిస్టులు వచ్చారు.. వచ్చారు చూసారు వెళ్లారు గాని ఎవ్వరు నివేదికలు ఇవ్వలేదంటున్నారు గ్రామస్తులు. ాఔఉఅ రిగ్గుల వేస్ట్ ఆయిల్ సముద్రంలో



కలుస్తోందని ఆరోపణలు.. ాఔఉఅ రిగ్గులు గ్రామాల చుట్టుపక్కల ఎక్కువగా ఉండటంతో వాటి నుండి వచ్చే వేస్ట్ ఆయిల్ అంత సముద్రంలోకి విడిచి పెడుతున్నారని చెబుతున్నారు. సముద్రపు నీరు పూర్తిగా కలుషితమవుతుందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇకపై తాము ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని చెబుతున్నారు. కోనసీమ నుంచి ఆర్మీలో పని చేస్తూ దేశానికి సేవలందిస్తున్నారు రాజేష్.

- మిగతా 2లో..

## నారావారిపల్లెలో నారా కుటుంబం



**చంద్రగిరి– సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** చంద్రగిరి మండలం, నారావారిపల్లెలో మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు తమ్ముడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు సంవత్సరీకం సాంప్రదాయ పద్ధకంగా నిర్వహించారు. తమ్ముని సంవత్సరీకం కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఉండవల్లి నుండి హెలికాప్టర్లో ఏ రంగంపేట వద్ద హెలిపాడ్‌కు ఉదయం 11:30 గంటలకు చేరుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని), జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు స్వాగతం పలికారు.

- మిగతా 2లో..

సూర్య
వాస్తవం
దినపత్రికలోని
మరిన్ని వార్తల
కోసం
సంప్రదించండి

## విశాఖపట్నంలో ఓజీ కారవాన్ బస్సు

### స్టార్ హోటల్ రేంజ్‌లో సౌకర్యాలు



**విశాఖపట్టణం– సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, ఓజీ డ్రీమ్‌లైనర్ సంస్థ కలిసి విలాసవంతమైన కారవాన్ బస్సులను త్వరలో ప్రవేశపెడుతున్నాయి. విశాఖపట్నం నుండి అరకు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు ఇవి అద్భుతమైన అనుభూతిని ఇస్తాయి. ఏసీ పడక గదులు, వంటగది, టీవీ, వైఫై వంటి సౌకర్యాలతో రెండు కుటుంబాలు సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చు.

- మిగతా 2లో..

## ఉత్తరాంధ్రపై జగన్ గురి



**విశాఖపట్టణం– సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** ఉత్తరాంధ్ర పై జగన్మోహన్ రెడ్డి ఫోకస్ పెట్టారా? పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టారా? వచ్చే ఎన్నికలను టార్గెట్ చేసుకున్నారా? అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు ఇప్పుడే వ్యూహం రూపొందిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2029 ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో ఎక్కువ సీట్లు తెచ్చుకుంటేనే వైసీపీకి ఛాన్స్ ఉంటుంది. లేకుంటే మాత్రం ఇబ్బందికరమే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు ఎన్నికలను ఎదుర్కొంది.

- మిగతా 2లో..

## కోనసీమలో కొబ్బరి చెట్లు ఏమౌతున్నాయి..

(మొదటి పేజీ తరువాయి)

మరో ఏడాదిలో రిటైర్మెంట్ తీసుకుని స్వస్థలానికి వచ్చి తన కొబ్బరి తోట చూసుకుందామనుకునేది ఆయన ఆలోచన. కానీ ఇప్పుడు తన తోటకు వస్తే దుఃఖం వస్తుందంటున్నారు. నేల కూలిన కొబ్బరి చెట్లను చూసి గుండె బరువెక్కుతుందని ఆవేదన చెందుతున్నారు. కొబ్బరిపై ఆధారపడ్డ పరిశ్రమలు మూతపడ్డాయన్న రైతులు.. కోనసీమ కొబ్బరి రైతులు ఇలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని 2014 ఇప్పటివరకు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు అదే గ్రామానికి చెందిన దొరబాబు అనే వ్యక్తి. కొబ్బరికాయలు ఎక్స్‌పోర్ట్ చేయడం.. కొబ్బరి తాడును తయారు చేయడం.. ఇలా అనేక పరిశ్రమలు ఇప్పుడు ఈ ప్రాంతంలో మూతపడ్డాయంటున్నారు. ఆదాయం లేక చాలా మంది పూర్తిగా గ్రామాన్ని వదిలి వలస వెళ్లే పరిస్తితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆయన. రాజోలు నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ాజౌఉఆ రిగ్గులు ఉన్నాయి. వీటి నుంచి వచ్చిన వ్యర్థ ఆయిల్‌ని సముద్రంలోకి వదులుతున్నారని చెబుతున్నారు.

## బీహార్ ఎన్నికలు.. కాంగ్రెస్ కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికలకు ఢంకా మోగడంతో అభ్యర్థుల ఎంపికపై జాతీయ పార్టీలు దృష్టి సారించాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన పాట్నాలోని పార్టీ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. ఈ భేటీకి సోనియా గాంధీతో పాటు ఆ పార్టీ లోకల్ లీడర్ల, ఇతర ముఖ్యనాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. విదేశీ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ ఈ సమావేశానికి వీడియా కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నారు. ఈ భేటీలో పొత్తు స్థానాలతో పాటు ఆయా స్థానాలకు పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రీయ జనతాదళ్ (RJD)తో పాటు CPI, CPI వంటి ఇతర వామపక్ష పార్టీలతో పొత్తు పెట్టుకుంది. ఈ కూటమి BJP, JD(U), LJP (RV) HAMS ఇతరులతో కూడిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌కు పోటీ ఇవ్వనుంది. అయితే ఇరు కూటములు కూడా భాగస్వాములతో ఎటువంటి సీట్ల భాగస్వామ్య ఒప్పందాన్ని ప్రకటించలేదు.

## ఉత్తరాంధ్రపై జగన్ గురి

(మొదటి పేజీ తరువాయి)

అందులో రెండింట దారుణ పరాజయం చవిచూసింది. 2019లో జగన్ ప్రభంజనంలో సైతం.. ఉత్తరాంధ్రలో ఆరు సీట్లను గెలుచుకుంది తెలుగుదేశం పార్టీ. కానీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది ఉత్తరాంధ్రలో. అందుకే మరోసారి ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే కచ్చితంగా ఉత్తరాంధ్రలో మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాయలసీమ అండదండగా నిలుస్తూ వస్తోంది. అక్కడ 70కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2014లో వైసీపీకి అక్కడ మెజారిటీ వచ్చింది. 2019లో స్వీప్ చేసింది. 2024లో మాత్రం ఓ ఏడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. అందుకే వచ్చే ఎన్నికల్లో రాయలసీమలో మెజారిటీ సీట్లు దక్కించుకొని.. ఉత్తరాంధ్రలో మెరుగైన స్థానాలు పొందితే.. మ్యాజిక్ ఫిగర్ దాటవచ్చు అన్నది జగన్మోహన్ రెడ్డి అంచనా. అయితే ఎట్టి పరిస్థితుల్లో ఉత్తరాంధ్రలో వచ్చే స్థానాలను అనుసరించి మాత్రమే వైసిపి అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉంటుంది. అందుకే మూడున్నర ఏళ్ల ముందే ఉత్తరాంధ్రలో పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు జగన్మోహన్ రెడ్డి. అందుకే సీనియర్లను యాక్టివ్ చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అందులో ఓ 20 స్థానాలపై గురిపెట్టినట్లు సమాచారం. ఉత్తరాంధ్రలో సీనియర్లుగా బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం, ధర్మాన కృష్ణ దాసు వంటి సీనియర్లు ఉన్నారు. వారితోనే ఈసారి రాజకీయం చేసి ఉత్తరాంధ్రను దక్కించుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అందులో భాగంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటు పరాన్ని నిరసిస్తూ నర్సీపట్నంలో ఆందోళన చేయనున్నారు. మొత్తం ఉత్తరాంధ్రను ఆకట్టుకునేలా భారీ ప్లాన్ రూపొందించారు. విశాఖలో భారీగా పరిశ్రమల ఏర్పాటు జరుగుతోంది. పెట్టుబడులు కూడా వస్తున్నాయి. అది కచ్చితంగా కూటమికి ప్లస్ అవుతుంది. అందుకే ఈ పరిశ్రమల ఏర్పాటుకు జరుగుతున్న భూ సమీకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపులో జరుగుతున్న లోపాలపై పోరాటం చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. తద్వారా కూటమి దూకుడుకు కళ్లెం వేయడంతో పాటు పార్టీని కొంతవరకు నిలబెట్టవచ్చని భావిస్తున్నారు. ఆయన ప్రయత్నాలు మరి ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

## విశాఖపట్నంలో ఓజీ కారవాన్ బస్సు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కో వ్యక్తికి రూ. 2,500తో రాత్రి బసతో కూడిన ప్యాకేజీలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, ఓజీ డ్రీమ్‌లైనర్ సంస్థ కలిసి కారవాన్ బస్సులను త్వరలో అందుబాటులోకి తెస్తున్నాయి. ఈ బస్సులు నగర ప్రజలకు అద్భుతమైన పర్యాటక అనుభూతిని ఇస్తాయి. వీటిలో విలాసవంతమైన సౌకర్యాలు ఉంటాయి. పర్యాటక శాఖతో ఒప్పందం తర్వాత నిర్వాహకులు ప్యాకేజీలు ప్రకటిస్తారు. ఈ ఓజీ కారవాన్ బస్సులు స్టార్ హోటళ్లలా ఉంటాయి.. వీటిలో ఏసీ పడక గదులు, విశాలమైన హాళ్లు, వంటగది, మరుగుదొడ్డి వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రయాణికులు ఎంతో సౌకర్యంగా ప్రయాణించవచ్చు. విశాఖపట్నం నుంచి అరకు, పాడేరు, వంజంగి, లంబసింగి, అరసవల్లి, శ్రీకాకుళం, సీతంపేట, అన్నవరం, రాజమహేంద్రవరం, కాకినాడ వంటి అనేక పర్యాటక ప్రాంతాలను ఈ కారవాన్ బస్సులలో సందర్శించవచ్చుఈ ఓజీ కారవాన్‌లను విశాఖలో పర్యాటకులను ఆకర్షించడానికి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఓజీ కారవాన్‌లో రెండు కుటుంబాలు ప్రయాణించొచ్చు. అందుకు అవసరమైన వసతులు ఈ కారవాన్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఈ ఓజీ బస్సులో కూర్చోవడానికి సోఫాలు, పడకలు, మ్యూజిక్ సిస్టం, వినోదం కోసం రెండు టీవీలు, వైఫై, నచ్చిన ఆహారం వండుకోవడానికి వంటగది కూడా ఉంటుంది. ఒక్కో వ్యక్తి రూ. 2,500 చెల్లిస్తే ఈ ఓజీ బస్సులో.. రాత్రి బసతో పాటు రోజంతా ప్రయాణించొచ్చు. పర్యాటకశాఖతో జరిగే ఒప్పందం మేరకు ఈ ధర ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. ఎవరైనా పర్యాటక ప్రదేశాల సందర్శించాలనుకుంటే ఈ కారవాన్ బస్సులు చాలా సౌకర్యంగా ఉంటాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి జాలీ ట్రిప్ వేయొచ్చు. ఈ ఓజీ బస్సులో ఒకేసారి 10 నుంచి 15 మంది వెళ్లిరావొచ్చని చెబుతున్నారు. ఈ ప్యాకేజీలో ఉదయం టిఫిన్ నుంచి రాత్రి భోజనం వరకు సమకూరుస్తారు. అంతేకాదు ఒకవేళ ఎవరికైనా ప్రత్యేకంగా వంటకాలు కావాలంటే ముందుగా చెబితే చేయిస్తాము అంటున్నారు. ఈ ఓజీ కారవాన్‌లో పైలట్‌తో పాటుగా వచ్చిన వారికి పర్యాటక ప్రాంతాల గురించి వివరించేందుకు గైడ్ కూడా అందుబాటులో ఉంటారు. త్వరలోనే ఈ ఓజీ కారవాన్ ప్యాకేజీలు అందుబాటులోకి తెస్తామని చెబుతున్నారు నిర్వాహకులు. ఒకవేళ ఎవరికైనా ఆసక్తి ఉంటే.. లిలిలి.నీతీతిఞజీతీజీలజీనిబ.ఞనీవి, 94400 30707 నంబరులో సంప్రదించాలని సూచిస్తున్నారు. విశాఖపట్నం నుంచి కారవాన్ టూరిజానికి నిబంధనలు రూపొందిస్తున్నామని చెబుతున్నారు. ఈ కారవాన్ టూరిజం ప్యాకేజీ ధరలపై త్వరలో క్లారిటీ వస్తుందని.. ఏ ప్రాంతానికి వెళితే, ఎంత ధర చెల్లించాలో నిర్ణయించాలనేది చర్చిస్తున్నామంటున్నారు. ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందని చెబుతున్నారు. విశాఖపట్నం మాత్రమే కాదు మరికొన్ని పర్యాటక ప్రాంతాల్లో కూడా ఈ కారవాన్ టూరిజం అందుబాటులోకి రానుంది. త్వరలోనే దీనిపై పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.

# ఏపీలో 'స్క్రబ్‌టైఫస్' కే కలకలం

(మొదటి పేజీ తరువాయి)


చికిత్స ఆలస్యమైతే మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారితీసి ప్రాణాంతకం కావచ్చు. నెల్లూరు జిల్లాలో నాలుగు కేసులు నమోదయ్యాయి. పరిసరాల శుభ్రత, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. లక్షణాలు కనిపిస్తే రక్త పరీక్ష చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఏపీలో 'స్క్రబ్ టైఫస్' కేసులు నమోదయ్యాయి.. నల్లిని పోలిన ఒక చిన్న కీటకం కుడితే ఈ స్క్రబ్‌టైఫస్ బారినపడతారు. ఇది ఇళ్లలో పెద్దవాళ్లు, పిల్లలను కుడుతుంది.. కాకపోతే ముఖ్యంగా చిన్న పిల్లలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది. ఇప్పటికే డెంగీ, మలేరియా వంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా.. ఇప్పుడు స్క్రబ్ టైఫస్ టెన్షన్ మొదలైంది. కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ కీటకాలు ఇప్పుడు అన్ని చోట్లకూ వ్యాపించాయంటున్నారు ఒక కీటకం కుడితే నల్ల మచ్చ వస్తుంది. ఏడు రోజుల పాటు జ్వరం ఉంటుంది. డెంగీ లాగే కండరాల నొప్పి, తలనొప్పి, జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. చికిత్స ఆలస్యం అయితే మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్‌కు దారి తీసి కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. లక్షణాలను బట్టి యాంటీ బయోటిక్స్‌తో నయం చేయవచ్చు. కొన్నిసార్లు ఐసీయూ చికిత్స కూడా అవసరం అవుతుందని చెబుతున్నారు వైద్యులు. తాజాగా నెల్లూరు జిల్లాలో స్క్రబ్‌టైఫస్ కేసులు నమోదయ్యాయి. కావలి, వెంకటేశ్వరపురం, మనుబోలు, ఎన్టీఆర్‌నగర్‌లో ఈ ఏడాది 4 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. ముందస్తు జాగ్రత్తగా స్క్రబ్ టైఫస్ బాధిత కుటుంబ సభ్యులతో పాటుగా ఆ చుట్టుపక్కల వారికి ఈ వ్యాధి లక్షణాలు ఉన్నాయా? అని టెస్ట్‌లు చేస్తున్నారు. ఒకవేళ ఎవరికైనా స్క్రబ్ టైఫస్ లక్షణాలను గుర్తిస్తే వెంటనే వారి బ్లడ్ శాంపిల్స్ సేకరించి జీజీహెచ్‌కు పంపుతున్నారు. ఈ టైఫస్ జ్వరం నిర్ధారణ కోసం వీల్‌ఫెలిక్స్ పరీక్ష చేయాలని సూచిస్తున్నారు డాక్టర్లు. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని.. ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఒకవేళ ఇంట్లో పాత దిండ్లు, పరుపులు, మంచాలు, పరుపులు వంటివి తీసివేయడం మంచిదంటున్నారు. ఈ కీటకాలు రాత్రి వేళల్లో ఎక్కువగా దాడి చేసే అవకాశం ఉందంటున్నారు. అందుకే పిల్లల కాళ్లు చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయాలని సూచిస్తున్నారు. చెట్లు ఎక్కువగా ఉన్న చోట్ల, వ్యవసాయ భూముల పక్కన నివసించే వారిపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఈ పురుగులు ఎక్కువగా పొట్ట, బుగ్గలు, ఛాతి, పాదాలప కుడుతాయి అంటున్నారు. స్క్రబ్ టైఫస్ విషయంలో భయం అవసరం లేదని.. ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామంటున్నారు డాక్టర్లు. ఒకవేళ ఎవరికైనా జ్వరం వచ్చి తగ్గకపోతే డెంగీ, టైఫాయిడ్, మలేరియాగా భావించి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరుతున్నారు డాక్టర్లు. ఒకవేళ మచ్చలు కనిపిస్తే వెంటనే స్క్రబ్ టైఫస్ నిర్ధారించేందుకు రక్త పరీక్ష చేయించుకోవాలని సూచిస్తున్నారు. స్క్రబ్ టైఫస్ ప్రాణాంతకం కాదని.. ప్రజలకు ఆందోళన అవసరం లేదని.. కానీ ముందస్తు జాగ్రత్తలు కూడా అవసరం అంటున్నారు.

# శబరిమలలో గోల్డ్ స్కామ్

**తిరువనంతపురం– సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** శబరిమల ఆలయ ద్వారపాలకుల విగ్రహాలకు అమర్చిన బంగారు పూత తాపడాల బరువు తగ్గడం, ఆభరణాల నిర్వహణలో జరిగిన అక్రమాలపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కుంభకోణంలో అవినీతి పాల్పడింది కేవలం ఉన్నికృష్ణన్ పొట్టి మాత్రమే కాదని, దేవాలయ ఆస్తులను నిర్వహించే దేవస్వోం బోర్డు అధికారుల ప్రమేయం కూడా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసు, శిక్షార్హమైన పలు నేరాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని కోర్టు పేర్కొంది. ఈ కుంభకోణంపై దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. స్వర్ణ కుంభకోణం'పై ఏర్పాటైన సిట్‌కు కేరళ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హెచ్ వెంకటేష్ నేతృత్వం వహిస్తారు. సిట్ ఈ కుంభకోణంపై అత్యంత నిజాయితీతో, గోప్యంగా దర్యాప్తు నిర్వహించాలని, అసలు దోషులను చట్టం ముందు నిలబెట్టాలని హైకోర్టు ఆదేశించింది. ఈ స్కామ్‌కు బలం చేకూర్చే కీలక అంశాన్ని విచారణ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. 2019 డిసెంబర్ 9న ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావెన్‌కోర్ దేవస్వోం బోర్డు అధ్యక్షుడికి పంపిన ఒక ఈ–మెయిల్‌ను కోర్టు పరిశీలించింది. శబరిమల గర్భగుడి, ద్వారపాలకుల విగ్రహాల తాపడాలకు బంగారపు పూత పనులు పూర్తయిన తర్వాత తన దగ్గర అదనంగా పసిడి పలకలు మిగిలాయని పొట్టి ఆ ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. ఆ అదనపు బంగారాన్ని ఒక పేద అమ్మాయి పెళ్లి కోసం వినియోగించడంపై దానిలో అభిప్రాయం కోరారు. దీన్ని చూస్తుంటే పొట్టి దగ్గర మిగులు బంగారం ఉన్నట్లు స్పష్టమవుతోందని, అందుకే ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఆలయ పవిత్రతను కాపాడేందుకు, దేవాలయ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు సిట్ దర్యాప్తు కీలకంగా మారనుంది. అసెంబ్లీలో ఈ సంఘటనపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. ప్రతిపక్ష నాయకుడు ఎ ఆ సతీశన్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. "రాష్ట్ర ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు రెండూ దొంగతనం గురించి తెలిసినప్పటికీ దానిని అణచివేయాలని కుట్రలు చేశాయని ఆయన ఆరోపించారు.

# తెలంగాణలో టీడీపీ... భారీ స్కెచ్

**హైదరాబాద్– సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** తెలంగాణలోపార్టీ బలోపేతం పై చంద్రబాబు ఫోకస్ పెట్టారా? మెల్లగా పార్టీని యాక్టివ్ చేయాలని చూస్తున్నారా? స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారా? గ్రేటర్ విశాఖలో సత్తా చాటాలని చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా ఇలానే ఉన్నాయి. కొద్ది రోజుల కిందట తెలంగాణ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకుండా.. క్రమేపి పార్టీని యాక్టివ్ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా వివిధ కారణాలతో పార్టీని వీడిన వారిని రప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా బిఆర్ఎస్ లో ఉన్న పూర్వ టిడిపి నేతలతో మంతనాలు చేస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే తెలుగుదేశం పార్టీ తెలంగాణలో యాక్టివ్ కావడం ఖాయం. అయితే మొన్నటి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ ఉద్దేశం కూడా అదేనని తెలుస్తోంది. అయితే ముందుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష స్థానాన్ని భర్తీ చేస్తారని తెలుస్తోంది. 2023 తెలంగాణ



ఎన్నికలకు ముందు తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేశారు. అప్పటినుంచి టీటీడీపీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. తెలంగాణలో ఎన్నికలు జరిగిన సమయానికి ఏపీలో చంద్రబాబు అరెస్టయ్యారు. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉండి పోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో వ్యూహాత్మకంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంది తెలుగుదేశం పార్టీ. అయితే చంద్రబాబు నిర్ణయాన్ని విభేదించారు కాసాని జ్ఞానేశ్వర్. అప్పటికే తెలంగాణలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేయగలిగారు జ్ఞానేశ్వర్. పోటీ నుంచి తప్పుకోవడంతో జ్ఞానేశ్వర్ పునరాలోచనలో పడ్డారు. కెసిఆర్ పిలుపుతో బి ఆర్ఎస్ లో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. కానీ అప్పటి నుంచి టీటీడీపీ అధ్యక్ష పదవిని భర్తీ చేయలేదు చంద్రబాబు. అయితే ఇప్పుడు అధ్యక్ష పదవి కోసం ముగ్గురు నేతల మధ్య పోటీ జరుగుతున్నట్లు సమాచారం. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగారు కృష్ణారెడ్డి. తరువాత టిడిపిని వీడి గులాబీ కండువా కప్పుకున్నారు. కానీ ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తీగల కృష్ణారెడ్డి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఏకంగా సైకిల్ ఎక్కేశారు. మరోవైపు మాజీ మంత్రి బాబు మోహన్ సైతం ముందుగా గులాబీ పార్టీలోకి వెళ్లారు. తరువాత బిజెపిలో చేరారు. చివరకు పాత పార్టీ సైకిల్ ఎక్కేశారు. అయితే ఈయన సైతం అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అరవింద్ కుమార్ గౌడ్ ఆ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. ఈయన సీనియర్ నేత దేవేందర్ గౌడ్ మేనల్లుడు. పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగుతూ వచ్చారు. అయితే ఈ ముగ్గురు నేతల్లో ఎవరికో ఒకరికి పదవి ఇవ్వడం ఖాయమని తెలుస్తోంది. మరోవైపు గులాబీ పార్టీ నుంచి చాలామంది నేతలు టిడిపి వైపు వస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. మొన్న ఆ మధ్యన పార్టీ హైకమాండ్తో విభేదించిన కేసీఆర్ కుమార్తె కవిత టిడిపిలో చేరుతారని తెగ ప్రచారం నడిచింది. మరోవైపు మాజీ మంత్రి మల్లారెడ్డి, నామా నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన కమ్మ సామాజిక వర్గం నేతలు ఎక్కువగా టిడిపి వైపు టర్న్ అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. అందుకే చంద్రబాబు సైతం స్థానిక రాజకీయాలను అనుసరించి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థలతోపాటు జీవీఎంసీ ఎన్నికల్లో ఉనికి చాటుకొని.. క్రమేపి పార్టీని అభివృద్ధి చేసి పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఆయన ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# నారావారిపల్లెలో నారా కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

హెలిపాడ్ నుండి రోడ్డు మార్గంలో 12 గంటలకు స్వగృహానికి చేరుకున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , నారా భువనేశ్వరి, కీ. శే. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులు నారా ఇందిరా, నారా రోహిత్, నారా గిరీష్ కలసి దివంగత రామ్మూర్తి నాయుడు జ్ఞాపకార్థం నిర్మించిన స్మృతి వనానికి చేరుకొని ప్రారంభించారు. సాంప్రదాయబద్ధంగా అర్చకులు రామ్మూర్తి నాయుడు ఘాట్ కి పూజలు నిర్వహించారు. స్మృతి వనం నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు ప్రజలకు అభివాదాలు తెలుపుతూ నడుచుకుంటూ ప్రజల వద్దకు వచ్చి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం సంతాప సభ స్థలి వద్ద ఏర్పాటు చేసిన దివంగత రామమూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి,పుష్పాంజలి ఘటించారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్వగృహం లోకి చేరుకున్నారు. అనంతరం దయాధులతో నటింట తలిగేసిన అన్న ప్రసాదాన్ని, విందు భోజనాలను స్వీకరించారు. మధ్యాహ్నం రెండు గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లో ఇద్దరు కలిసి హెలిపాడ్ వద్దకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని), పులివర్తి వినిల్ లు చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి పనులను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. 2.25 నిమిషాలకు హెలికాప్టర్లో ఉండవల్లికి తిరిగి ప్రయాణమయ్యారు.

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు సాదర వీడ్కోలు**

నారావారిపల్లి పర్యటన ముగించుకుని ఉండవల్లికి వెళుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ నగరపాలక మున్సిపల్ కమిషనర్ మౌర్య, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ వాజ్పేయి, ఎస్పి సుబ్బరాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని), బొజ్జల సుధీర్ రెడ్డి, డాక్టర్ థామస్, డాక్టర్ కె. మురళీమోహన్, ఆదిమూలం, గాలి భాను ప్రకాష్, శ్యాప్ చైర్మన్ ఏ రవి నాయుడు, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి,



చూడ చైర్మన్ హేమలత, ,యాదవ కార్పొరేషన్ చెర్మన్ నరసింహ యాదవ్, వణ్య కుల క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ రుద్రకోటి సదాశివం, సింగంశెట్టి సుబ్బరామయ్య, తిరుపతి రెవెన్యూ అధికారి రామ్మోహన్ ప్రజా ప్రతినిధులు తదితర అధికారులు ప్రజాప్రతినిధులు సాదరంగా వీడ్కోలు పలికారు.

## సంపాదకీయం

# బీహార్‌లో కులమే ప్రధానం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మొత్తం 2 దశల్లో బిహార్ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. మొదటి విడత ఎన్నికలు వచ్చే నెల 6వ తేదీన.. రెండో విడత అదే నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపింది. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఏర్పాటు చేసి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు. తొలి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 10వ తేదీన ప్రారంభం కానుండగా.. రెండో విడత ఈనెల 13వ తేదీన మొదలు కానుంది. ఇక దేశవ్యాప్తంగా ఉన్న ఉపఎన్నికల తేదీలను కూడా ఈసీ వెల్లడించింది. బీహార్ ఓటర్ల జాబితా వివాదం మధ్య, కొన్ని రోజుల్లోనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ ఎన్నికల వ్యూహాలను మెరుగుపరుచుకుంటున్నాయి. కానీ యథాప్రకారం అభ్యర్థుల ఎంపికలో కులం కార్డే కేంద్ర బిందువు అవుతుంది. ఏదైనా ఎన్నికల్లో రెండు విధాలుగా ఓటర్లను ప్రలోభపరచవలసి ఉంటుంది. ఐదేళ్ల క్రితం లాలూప్రసాద్ అప్పటి ఎన్నికలను అగ్డా (అగ్ర వర్గాలు), పిచ్చడా (వెనుకబడిన వర్గాలు) మధ్య పోరాటంగా అభివర్ణించారు. బిజెపిని సంప్రదాయ అగ్రకులాల, ఉన్నత వర్గాల పార్టీగా ప్రకటించారు. 2024లో 'ఇండియా కూటమి' కూడా రెండు విధాలుగా ప్రచారాన్ని ముందుకు సాగించాలని ఆకాంక్షించింది. వెనుకబడిన వర్గాలపైనే దృష్టిపెట్టి మరింత సంరక్షణ వారికి అవసరమని ప్రచారం సాగించింది. బీహార్‌లో వెనుకబడిన వర్గాల సమీకరణకు సుదీర్ఘ చరిత్ర ఉంది. వలస కాలంనుంచే ఈ తరహా ఉద్యమాలు మొదలయ్యాయి. ఇవి రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు అధికారాన్ని కట్టబెట్టాయి. ఈ వెనుకబడిన వర్గాల సమీకరణే ఎన్నికల పోటీకి సాధనంగా ఉపయోగపడుతుంది. ఉన్నతవర్గాలు, తక్కువస్థాయి వర్గాలు అన్న తేడాయే విచక్షణకు దారితీస్తుంది. ఏదెలాగున్నా పొత్తులు, ప్రతిపొత్తుల ఆట, మొత్తంమీద పార్టీ వ్యవస్థలో రాజకీయ చీలికలు ఈ రెండు కోణాల దృష్టిని నిత్యం క్లిష్టం చేస్తున్నాయి. చారిత్రకంగా చూస్తే బిజెపి అభ్యర్థుల ఎంపిక ఉన్నత కులాల అనుకూలంగానే ఉంటుంది. 2020 లో బిజెపి 74 మంది ఎంఎల్‌ఎల్లో 33 మంది (40%) ఉన్నత కులాల వారే. అలాగే ఎక్కడా బిజెపి ముస్లిం అభ్యర్థులను ఎంపిక చేయదు. అంటే దీని అర్థం మిగతా అభ్యర్థులు ఒబిసి(26), ఇబిసి(2) నుంచి ఎంపిక చేసిన వారే. దీనికి విరుద్ధంగా జెడియు 43 మంది ఎంఎల్‌ఎల్లో 22 మంది ఒబిసి, ఇబిసిలకు చెందినప్పటికీ కేవలం 10 మంది మాత్రమే ఉన్నత కులాల వారు ఉన్నారు. చాలామంది జెడియు ఎంఎల్‌ఎల్లో ఏడుగురు కుర్మీలు, నలుగురు యాదవులతో కలుపుకుని స్థానిక ప్రాధాన్యం కలిగిన ఒబిసి గ్రూపులకు చెందినవారే. మరోవైపు ఆర్‌జెడి నిర్మొహమాటంగా పూర్తిగా యాదవులకే అనుకూలంగా ఉంటుంది. 2020లో . 44 సీట్లలో 26ను గెలుచుకుంది. బిజెపి, జెడియుకు భిన్నంగా ఆర్‌జెడి ముస్లిం అభ్యర్థులను నియమించింది. కాంగ్రెస్ కూడా అలాగే చేసింది. వాస్తవానికి ప్రధాన పార్టీలన్నిటిలో కాంగ్రెస్‌లోనే ముస్లిం ఎంఎల్‌ఎల జనాభా ఎక్కువ. బిజెపి, జెడియు లేదా ఆర్‌జెడి ఏదైనా ఎన్నికైన ఒబిసి ఎంఎల్‌ఎల్లో మెజార్టీ స్థానిక ప్రాధాన్యం కలిగిన సామాజిక వర్గాలవారే ఎంపికయ్యారు. ఇబిసిలు ప్రచార వాక్చాతుర్యానికి కేంద్రబిందువే అయినప్పటికీ, చాలావరకు మినహాయింపబడ్డారు. బీహార్ జనాభాలో ఇబిసిలు దాదాపు 36 శాతం నుంచి 40 శాతం ఉన్నప్పటికీ, 2020 అసెంబ్లీలో వారి ప్రాతినిధ్యం కేవలం 11 శాతానికి పరిమితమైంది. చాలా పార్టీలు తమ టికెట్ల పంపిణీలో వైవిధ్యం చూపించినప్పటికీ ఫలితాలలో పెద్ద చీలిక కనిపించింది. తీవ్రమైన కుల విభజనే కీలకమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 22 శాతం ఓట్లతో ఆర్‌జెడి అతిపెద్ద పార్టీగా తెరపైకి వచ్చింది. 2014 నుంచి హిందీ బెల్టులో బిజెపి ఆధిపత్యం వహిస్తున్నా ఓట్లలో అయిదోవంతు మాత్రమే పొందగలిగింది. అభ్యర్థుల ఎంపికలో వైవిధ్యం చూపించాలని బిజెపి కాంక్షిస్తున్నా, అధికారంలో ఉండడానికి మిత్రవర్గాల పొత్తుపైనే ఆధారపడవలసి వస్తోంది. ముఖ్యంగా దాని ప్రధాన మిత్రపక్షం జెడియు తన జాతి మతపరమైన జాతీయవాద భాగాన్ని పంచకుండా ఇప్పటికీ సెక్యులర్‌శక్తిగా తన అస్తిత్వాన్ని ప్రదర్శిస్తోంది. కులాల చీలిక, వెనుకబడిన వర్గాల సుదీర్ఘ చారిత్రక ప్రభావం బిజెపి హిందుత్వ వాదాన్ని అడ్డుకుంటున్నాయి. సామాజిక, ఎన్నికల పొత్తుల నిర్మాణానికే మొగ్గుచూపుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ వంటి చరిష్మా కలిగిన హిందుత్వరాజకీయ నేత లేకపోవడం కూడా బిజెపికి మైనస్ పాయింటే. మతపరమైన కేంద్రీకరణ బీహార్‌లో చాలా తక్కువ ప్రభావం చూపుతుంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల ముఖ చిత్రాన్ని పరిశీలిస్తే బీహార్ రాజకీయ వ్యాకరణ మౌలిక స్వరూపం మారే అవకాశం లేదు. 2023లో నితీశ్‌కుమార్ నిర్వహించిన కులాల గణన బట్టి బీహార్ రాజకీయాల్లో కులమే ప్రధాన బలమైన పునాదిగా వెల్లడవు తోంది. ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితాపై సమగ్ర సర్వే ఒకటి కాగా, మరొకటి ప్రశాంత్ కిశోర్ 'జనసూరజ్' ప్రచారం. పంజాబ్‌లో స్థానిక ఉన్నత వర్గాలను తిరస్కరించి ఓటర్లు బయటనుంచి వచ్చిన ఆమ్‌ఆద్మీపార్టీకి ఎలాగైతే పట్టం కట్టారో అలాగే బీహార్‌లో కూడా జరుగుతుందని ప్రశాంత్ కిశోర్ భవిష్యత్ రాజకీయ అంచ నాలు వేస్తున్నారు. కానీ బీహార్ పంజాబ్‌లా కాదు. ఇక్కడ కులం అన్నది చాలా లోతుగా వేళ్లూనుకుంది. కిశోర్ స్వంత వ్యూహం కూడా కులం గణాంకాలను ప్రతిబింబిస్తోంది. ఆయన ప్రచారం కూడా సంప్ర దాయ కుల స్వరంపైనే ఆధారపడుతోంది. ఏ పార్టీకి ఫలితాలు ఎలా వస్తాయో చెప్పలేకపోయినా ఇప్పుడు అనిశ్చితి మాత్రం వెంటాడుతోంది.

# వాట్సాప్‌లో ప్రభుత్వ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### జిల్లాలో భూగర్భ జలాలు పెరగడమే ధ్యేయంగా పనిచేయాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** వాట్సాప్ ద్వారా ప్రభుత్వం అందించే సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లాలో భూగర్భ జలాలు పెరగడమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.... సబ్ కలెక్టర్లు ఆర్డీఓ తాసిల్దార్లు మునిసిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు నీటిపారుదల శాఖ హౌసింగ్ శాఖ తదితర శాఖల అధికారులతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలు, పి జి ఆర్ ఎస్ ద్వారా అందిన సమస్యల పరిష్కారం, వాట్సాప్ గవర్నెన్స్, జీవో ఎంఎస్ నెంబర్ 30, ప్రజల నుండి వివిధ అంశాలపై తీసుకున్న ప్రజాభిప్రాయ సేకరణ, జలజీవన్ మిషన్ కు అవసరమయ్యే భూసేకరణ, రీ సర్వే, నరేగా, చిన్న తరహా నీటిపారుదల, స్వచ్ఛ ఆంధ్ర, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాలను ప్రజలందరికీ చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని కార్యక్రమాల అనంతరం సంబంధిత ఫోటోలను వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. బ్యాంకర్లతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని జిఎస్టి తగ్గింపు పై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్లను ఆర్డీఓ ను ఆదేశించారు. విభిన్న సామర్థ్యాలు కలిగిన కలిగిన వారి పింఛన్లపై సమీక్షిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు డిఆర్డిఏ శాఖలు సమన్వయంతో వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా అందే సమస్యలపై పరిష్కారాలను నాణ్యతతో ప్రజలకు అందేలా చూడాలన్నారు. అర్జీదారులతో సఖ్యతగా మెలగాలని మానవతా దృక్పథంతో వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 30 పైసమీక్షిస్తూ రెగ్యులరైజేషన్ ప్రక్రియలో పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలపై ప్రజల్లో ఎక్కువగా అవగాహన కల్పించి వాట్సాప్ ద్వారా అంది సేవలను వినియోగించుకునేలా చేయాలన్నారు. జలజీవన్ మిషన్ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా శాఖకు అవసరమయ్యే భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. చిన్న తరహా నీటిపారుదల శాఖపై సమీక్షిస్తూ ట్యాంకులు పూర్తిగా నిండేలా చర్యలు తీసుకోవాలని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకంతో సమన్వయం చేసుకొని వర్షం పడినప్పుడు ట్యాంకులు నిండి భూగర్భ జలాలు పెరిగేలా చూడాలన్నారు. రీ సర్వేపై సమీక్షిస్తూ మొదటి ఫేస్‌లో చేసిన తప్పులు రెండవ ఫేస్‌లో చేయకుండా చూడాలని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. స్వర్ణాంధ్ర 247 పై సమీక్షిస్తూ అన్ని శాఖల ఉన్నతాధికారులు వారి శాఖలకు సంబంధించిన వివరాలను సిపిఓకి అందించాలని సూచించారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్‌లో పురోగతి సాధించాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై సమీక్ష ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాన్ని 100% జరిగేలా చూడాలన్నారు. చెత్త సేకరణ పై ప్రజాభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత గ్రామపంచాయతీలు చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపల్ పరిపాలన పై సమీక్షిస్తూ మునిసిపాలిటీలలో నీటి సరఫరా జరిగే పైప్ లైన్లు డ్రైనేజీ పైప్లైన్లు కలవకుండా చూడాలని మంచినీరు కలుషితం కాకూడదని దీనికి చేపట్టాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉండాలని, భోజనం సమయానికి ప్రజలకు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం : కలెక్టర్ నిశాంత్ కుమార్

**అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక రాయచోటి లోని కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతి ని ప్రతి జిల్లాలో నిర్వహించే విధంగా ఆదేశాలు జారీ చేశారని ఇందులో భాగంగా ఈ రోజున మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. హిందూ ఇతిహాస గ్రంథమైన రామాయణాన్ని 24 వేల శ్లోకాలతో మహర్షి వాల్మీకి రచించాడని తెలిపారు. ప్రతి ఒక శ్లోకంలో ఒక సందేశాన్ని తెలియజేసే విధంగా ఉంటుందని, దీనిని ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తెలియజేసే విధంగా చూడాలని అన్నారు.ఒక మనిషి ఏ విధంగా జీవించాలో రామాయణం మనకు తెలుపుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వాల్మీకి జీవితాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి మన జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి సురేష్ కుమార్, సోషల్ వెల్ఫేర్ అధికారి దామోదర్ రెడ్డి, స్టేట్ వాల్మీకి డైరెక్టర్ మండె%శీ% ప్రభాకర్, వాల్మీకి జిల్లా అధ్యక్షుడు యోగానంద, మదనపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్యామలమ్మ,జిల్లా వార్డెన్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, వాల్మీకి కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొని మహర్షి వాల్మీకి కి ఘన నివాళులు అర్పించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



**డోన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** డోన్ పట్టణ ప్రముఖ అడ్వకేట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధన గట్టు నాగభూషణం రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## పామిడిలో పండ్ల తోటలు పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7 :** అనంతపురం జిల్లా పామిడి మండలంలోని పలు పండ్ల తోటలను మంగళవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సలీం బాష పరిశీలించారు. ఉపాధి శ్రామికులకు ఈకేవైసీ రిజిస్ట్రేషన్ చేయించడం, వేతనదారులకు పనులు కల్పించడం గురించి ఎద్దులపల్లి, కండ్లపల్లి, సొరకాయలపేట గ్రామాల్లో పరిశీలించడం జరిగింది. ఎంపిడిఓ, ఏపీవో,ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్స్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి

**ఆదోని, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** ఆదోని పట్టణంలోని స్థానిక సట్టా బజారు లో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదోని పట్టణ హమాలి యూనియన్ నాయకులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా న్యాయవాది ముఖ్య అతిథిగా న్యాయవాది సాయికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్ఞానం సముపార్జనకు పరిమితిలేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని అన్నారు.మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుందనీ తెలిపారు. అనంతరం కుల మతాలకు అతీతంగా వాల్మీకి చిత్రపటానికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకుల లక్ష్మన్న, తిప్పన్న, డివైఎఫ్ఐ నాయకులు వీరేష్, కూరగాయల ఎక్స్పోర్ట్ వ్యాపరి బోయ గోవిందరాజులు హమాలి యూనియన్ నాయకులు వెంకటేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సీను తదితరులు పాల్గొన్నారు.




## మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఇంద్రశేఖర్ రెడ్డి



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** తాడేపల్లిలోని కేంద్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గోరంట్ల మండలంలోని గుంతపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఓబులరెడ్డి తనయుడు పడిగి ఇంద్రశేఖర్ రెడ్డి కలిశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ను కలసినట్లు తెలిపారు.

## వివాహానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు ఎంహెచ్ ఇనాయతుల్లా

**హిందూపురం, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** కదిరి పట్టణంలోని పీవీఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం నాడు ప్రముఖ న్యాయవాది అబ్దుల్ రసూల్, ఏపీపీ అబూబకర్ కుమార్తె ఆయేషా బాను ఆషిక్ వివాహానికి శ్రీ వెంకటేశ్వర సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయతుల్లా హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కే ఇందాదుల్లా ఖాన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖుదా బక్ష అష్రఫ్ హిందూపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిఫాయతుల్లా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల



**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 7 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన తన సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఇద్దరు శ్రీగంధం స్మగ్లర్ల అరెస్ట్

■రూ.35వేల విలువైన 10 కిలోల శ్రీగంధం సీజ్ : ఎఫ్‌బీవో



**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** అన్నమయ్య జిల్లాలోని బి కొత్తకోట మండలంలో శ్రీగంధం చెట్లను నరికి అక్రమంగా కర్ణాటక కు తరలిస్తున్న ఇద్దరిని మంగళవారం ఫారెస్ట్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లె ఫారెస్ట్ రేంజ్ అధికారి జయ ప్రదరావు తెలిపిన వివరాల మేరకు.. బి కొత్తకోట మండలం, మొగసాలమర్రికి చెందిన శ్రీనివాసులు 50, తంబళ్లపల్లె మండలం, ఇట్నేనివారిపల్లికి చెందిన టి.శివకుమార్ 23 లు శ్రీగంధం చెట్లను వ్యవసాయ పొలాల వద్ద నరికి,10 కిలోల శ్రీగంధం ను ప్రోగుచేసారన్నారు. అనంతరం మోగసాల మరి నుంచి పొరుగు రాష్ట్రానికి శ్రీగంధం తరలిస్తుండగా, హార్సిలీ హిల్స్ ఎఫ్ ఎస్ ఓ శివకుమార్, ఎఫ్ బి ఓ జయరాం, సుమిత, దేవేంద్ర లు వెళ్లి పథకం ప్రకారం నిందితులను అదుపులోకి తీసుకొని శ్రీగంధం సీజ్ చేసినట్లు చెప్పారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఎఫ్ ఆర్ వో తెలిపారు.

## ప్రభుత్వ వైద్యులకు ఎన్జీవోల మద్దతు




**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** గత పది రోజుల నుంచి ప్రభుత్వ వైద్యుల సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంతాలలో వైద్యం కుంటుపడిందని అదేవిధంగా వారి న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో సంఘ సభ్యులు అయిన సాయిబాబా రవికుమార్ ప్రకాష్ రంగస్వామి జయలక్ష్మి బండ్లయ్య వెంకటరమణ రమేషు వెంకటేశ్వర్లు వరలక్ష్మివిజయ్ కుమార్ నిరంజన్ కుమార్ పుచ్చకాయల మాడ దేవనకొండ తుగ్గలి పగడరాయి మద్దికేర పీఏసీలలో భోజన విరామ సమయంలో వైద్యులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఏపీ ఎన్జీవో సంఘం ప్రెసిడెంట్ సాయిబాబా తెలియజేసారు ఇందులో PHC, వైద్య సిబ్బంది మరియు ఆశలు పాల్గొన్నట్లు వారు తెలియజేశారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తూ వారి సర్వీస్ కోటాను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** పామిడి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి స్వచ్ఛ అవార్డును సాధించి పెట్టిన పారిశుధ్య కార్మికులను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రధాన సభ్యుడు, భగీరథ సంఘం మండల అధ్యక్షులు చిలకల రాజగోపాల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామిడి ప్రభుత్వ ఆసుపత్రి శరవేగంగా అభివృద్ధి చెందుటకు ప్రధాన కారకులైన గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు గుత్తి, పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ యొక్క ఆదేశాలు సలహాలు మేరకు ఆసుపత్రికి ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ అవార్డు సాధించిన పారిశుధ్య కార్మికుల సిబ్బందికి శాలువా పూలమాలతో ఆసుపత్రి వైద్యాధికారులు సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు అస్పత్రి అభివృద్ధి ప్రధాన కమిటీ సభ్యుడు చిలకల రాజగోపాల్ అభినందించారు. అందరు ఐకమత్యంగా పనిచేస్తే ఏ విజయం అయినా సాధించవచ్చునని ఈ స్వచ్ఛ అవార్డు నిరూపితం అయుందని అస్పత్రి వైద్యాధికారి శివకార్తీక్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా అస్పత్రి సిబ్బంది కేక్ కట్ చేసి ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కమలాదర్, శివ జ్యోతి స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** గోరంట్ల పట్టణం లోని శ్రీ సత్య సాయి అక్షర జ్యోతి శిక్షణ కేంద్రం నందు వాల్మీకి జయంతి వేడుకలతోపాటు అన్నపూర్ణ హోటల్ ఆదినారాయణ, అరుణమ్మ దంపతుల వివాహ వేడుకల సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దేవాంగం జగదీశ్వర ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలతో పాటు విద్యార్థులకు నోట్ పుస్తకాలు ,మిఠాయిలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అన్నపూర్ణ ఆదినారాయణ దంపతులు తమ యొక్క పెళ్లిరోజు వేడుకలను పిల్లల మధ్య జరుపుకున్నారు, ఈ కార్యక్రమము విశ్వహిందూ పరిషత్ సభ్యులు బైసాని శ్రీనివాస్ గుప్తా, రమేష్, చంద్రశేఖర్, టీచర్ ఎలక్ట్రికల్స్ చంద్రశేఖర్, తెలుగుదేశం ఏరియా ఇన్చార్జ్ సోమశేఖర్, జయ సింహ తదితరులు పాల్గొన్నారు, 60 మంది పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు బిస్కెట్లు అన్నపూర్ణ ఆదినారాయణ దంపతులు ఆర్థిక సహకారంతో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వం

### అధికారంలోకి రాగానే రూ.10 వేలని చెప్పి చివరకు తుంగలో తొక్కారు

### వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయికుమార్ రెడ్డి

**చెన్నూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్లకు పదివేల రూపాయలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి తీరా అధికారంలోకి రాగానే వాలంటరీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి ఎద్దేవ చేశారు. మంగళవారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి వాలంటీర్‌కి నెలకు 5 వేల రూపాయల గౌరవ వేత్తనం ఇస్తూ, ప్రభుత్వ పథకాలలో వారిని భాగస్వామ్యం చేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వాలంటీర్లను పనిచేసే విధంగా ఆ ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా వృద్ధులకు వికలాంగులకు ప్రతి నెల ఒకటవ తేదీ తెల్లవారకముందే వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఇంటింటికి వెళ్లి డోర్ తట్టి మరి లేపి వారికి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగేదని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం కూడా అదేవిధంగా వాలంటరీ వ్యవస్థను మరింత ప్రతిష్టపరిచి ప్రభుత్వ పథకాలకు వారధిగా ఉండేలా చూసుకుంటామని ఎన్నికల హామీలలో ఒకటిగా పొందుపరచి ఇప్పుడు ఆ హామీని తుంగలో తొక్కడం జరిగిందన్నారు. అలాగే వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి వారి పెన్షన్ ఇవ్వకుండా, సచివాలయ ఉద్యోగులు ఎక్కడో ఒకచోట నిలబడి అక్కడికి వృద్ధులను, వికలాంగులను పిలిపించుకొని వారికి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీంతో వికలాంగులు వృద్ధులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో వాలంటీర్లుగా పనిచేసిన యువతి, యువకులు అప్పుడు ప్రభుత్వం అందజేసిన 5 వేల రూపాయలు తమ కుటుంబ ఖర్చులకు వచ్చేదని, కూటమి ప్రభుత్వాన్ని నమ్మి తమకు పదివేల రూపాయలు వస్తాయని ఆశ పెట్టుకుంటే ఆ ఆశ, నిరాశ గా మిగిలిందని నేడు వాలంటీర్లు మనోవేదన చెందుతున్నారని, కూటమి ప్రభుత్వ మోసం చేసిందని బహిర్గతంగా చెప్పుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో లిక్కర్ స్కాం జరిగిందని గగ్గోలు పెట్టిన ప్రభుత్వం, నేడు బహిరంగంగానే తెలుగు తమ్ముళ్లు కల్తీ మద్యం గురించి మాట్లాడకపోవడం దారుణమని తెలిపారు. ఆశలకు హద్దు ఉండదు, చెప్పే దానికి సిగ్గు ఉండదు, అనే చందంగా అధికారంలోకి రావడమే పరమావధిగా పెట్టుకుని ప్రజలకు అలివి కాని హామీలు గుప్పించి నేడు అధికారంలోకి రాగానే, హామీలన్నీ తుంగలోకి తొక్కిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన కూటమి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ముఖ్యంగా, వృద్ధులను వికలాంగులను



ఇబ్బంది పెట్టకుండా వారికి ఇచ్చే పెన్షన్ వారింటికి వెళ్లి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కల్తీ మద్యం కేసును సీబీఐకి అప్పగించాలి

### పెద్ద తలకాయని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి - వైసీపీ నాయకుల డిమాండ్

**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** మొలకలచెరువులో వెలుగు చూసిన కోట్లాది రూపాయల కల్తీ మద్యం కేసును సీబీఐకి అప్పగించి సమగ్ర విచారణ జరిపించాలని తంబళ్లపల్లె నియోజకవర్గ వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మదనపల్లెలోని స్థానిక ప్రెస్‌క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్‌సి ఈశ్వర్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆముదాల మధుసూదన్ రెడ్డి లు మాట్లాడుతూ తె టిడిపి కూటమి ప్రభుత్వంలో అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. ఇందుకు నిదర్శనమే మొలకలచెరువు మండల కేంద్రంలో కోట్లాది రూపాయల కల్తీ మద్యం వెలుగు చూసిందన్నారు. తంబళ్లపల్లె నియోజక వర్గం టిడిపి ఇన్చార్జ్ దాసరపల్లి జయచంద్రా




రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కల్తీ మద్యం తయారవుతున్నా అతనికన్నా పెద్ద తలకాయ ఉందని వైసీపీ నాయకులు ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు నిజా నిజాలు వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపి హయాంలో పెద్ద ఎత్తున మద్యం కుంభకోణం జరిగిందని లేనిపోని ఆరోపణలు సృష్టించి, సంబంధంలేని మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి 72 రోజులపాటు జైల్లో పెట్టడం దుర్మార్గమన్నారు. అవినీతి, అక్రమాలన్నీ టిడిపి హయాంలో జరుగుతున్నాయని, వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ అక్రమ కల్తీ మద్యం కేసులో ఎవరైతే పెద్ద తలకాయ ఉన్నారో వారిని బట్టబయలు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే, దాసరిపల్లి జయచంద్రారెడ్డికి టిడిపి అభ్యర్థి గా బీ ఫారమ్ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు జయచంద్రారెడ్డి కి కల్తీమద్యం మరకలు అంటడంతో వెంటనే అతను వైసీపీ మనిషి అని బురద జల్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కల్తీ మద్యానికి అవసరమైన ముడి సరుకు ఎక్కడినుంచి వచ్చింది, అందుకు తగ్గ మిషనరీ ఎవరి ప్రమేయంతో ఇక్కడికి చేరింది, వీటి మూలాలు ఎక్కడెక్కడున్నాయి, తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అసలైన నేరస్తులను ప్రజలముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు నాగిరెడ్డి, సాంబ, సురేంద్రనాథ్, ప్రసాద్ రెడ్డి, రామచంద్ర, శ్రీనివాసులు, ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల ఎస్టీ జాబితా అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తాం : ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** వాల్మీకుల చిరకాల స్వప్నం ఎస్టీ జాబితాలో చేర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు. మంగళవారం పట్టణంలో వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు అధ్యక్షతన వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాష స్థానిక చిత్తూరు బస్టాండ్ కూడలి లో వాల్మీకి సాధన సమితి ప్రతినిధులతో కలసి వాల్మీకి విగ్రహానికి పూజలు చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి సోదరులకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. వాల్మీకులను అభివృద్ధి వైపు నడిపించి వారికి ప్రత్యేక స్థానం కల్పిస్తామన్నారు. పొరుగు రాష్ట్రాలు, జిల్లాల్లో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉండగా ఇక్కడ మాత్రమే బిసిలుగా కొనసాగడంపైన వారి అభ్యంతరం సమంజసమైన దేనన్నారు. వాల్మీకుల వెనుకబాటుతనాన్ని గుర్తించి, వారిని ఎస్టీ జాబితాలో చేర్చి అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. అనంతరం టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షికి మన ప్రాంతంలో చాలా చరిత్ర ఉందని, వాల్మీకి జయంతి దేశంలోని హిందువులందరికి పండుగ దినమన్నారు. వాల్మీకిలందరు మహర్షిని ఆదర్శంగా తీసుకుని ఐకమత్యంగా ముందుకు సాగి హక్కులను సాధించుకోవాలని కోరారు. పొదల నరసింహులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, అమలు



చేయడంలో తీవ్ర జాప్యం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాగినేని రఘుపతి నాయుడు, మేకల విజయ్ మోహన్, పూల కుంట్ల హరిబాబు, బొగ్గిటి కృష్ణమూర్తి, టేకుపల్లి శ్రీనివాసులు, రాటకొండ మధు బాబు, మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి, రాధమ్మ, బండి ఆనంద్, పిటియం శివ ప్రసాద్, పారపట్ల వేణు, తేజ, నాని, పెద్దపోడు చంద్రాయుడు, గౌరమ్మ, పార్వతమ్మ, నవీన్ చౌదరి, మాల మహానాడు యమల సుదర్శనం, గుండా రామచంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు జీతాలు పెంచాలి : ఎమ్మెల్యే శ్యాంబాబుకు వినతి

**పత్తికొండ, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** అంగన్వాడీలకు జీతాలు పెంచాలని ఫోర్ జి సెల్లుల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని పత్తికొండ పట్టణంలోని స్థానిక అంగన్వాడి కార్యాలయం ముందు పోషణ పక్వాడ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ కు సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చిట్టెమ్మ, పద్మ, సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర మాట్లాడుతూ ఫేస్ యాప్ ను రద్దు చేయాలని ఫైవ్ జి ఫోన్ టాబ్ ఇవ్వాలని. బాల సంజీవిని పొజిషన్ ట్రాకర్లో కి ఫేస్ క్యాప్చర్ రద్దు చేయాలని, పనికి తగ్గ వేతనం 26,000 ఇవ్వాలిని సంక్షేమ పథకాలు వర్తింప



చేయాలని, టి ఎ డి ఎలు, వెజిటేబుల్ బిల్లులు నెల నెల సక్రమంగా ఇవ్వాలని, సర్వీస్ క్వాలిఫికేషన్ ఉన్న అంగన్వాడి టీచర్లను ఎలాంటి ఎక్సమ్ మరియు ఏజ్ నిమిత్తం లేకుండా సూపర్వైజర్‌గా ప్రమోట్ చేయాలని, పల్లెల్లో నెట్ సౌకర్యం ఉండదు కనుక ప్రధాన మంత్రి యోజన పథకం మాకు ఇవ్వకుండా ఏఎన్ఎంలకే అప్పజెప్పాలని కూరగాయల మెన్యూ రేట్లను పెంచాలని. కూటమి ప్రభుత్వం వస్తే జీతాలు పెరుగుతాయని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఒకటిన్నర సంవత్సరం అయినాజీతాలు పెరగలేదని పెరిగిన నిత్యవసర ధరలవల్ల చాలీచాలని జీతాలతో అవస్థలు ఎదుర్కొంటున్నామని వెంటనే వేతనాలు పెంచాలని. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అర్హులుగా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ అంగన్వాడీల ఇబ్బందులను గుర్తించి మా డిమాండ్లను తీర్చాలని. వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మీదేవి, రామాంజనమ్మ, సావిత్రిబాయి, కృపావతమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వర్యా! ఆ రోడ్డంటే ప్రాణభయం



## రాయచోటి -సుండుపల్లె డబుల్ రోడ్డుకు నిధులు కేటాయించండి

## రోడ్డు నిర్మాణ పనులు సత్వరం పూర్తిచేసి ప్రజల ప్రాణాలు కాపాడండి

## రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్







**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు మరియు అన్నమయ్య జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యా! ఆ రోడ్డుంటే భయం భయం ప్రమాదల వల్ల ప్రాణభయంతో ప్రజలు వణికి పోతున్నారని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రాయచోటి -సుండుపల్లె డబుల్ లైన్ రోడ్డుకు నిధులు కేటాయించడం జరిగిందని, అయితే అటవీశాఖ అనుమతులు లేని కారణంగా సంవత్స రాల తరబడి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఒప్పందం మేరకు సకాలంలో పనులు పూర్తి చేయకుండా నిలుపుదల చేశారని ఆయన తెలిపారు.అయితే చేసిన పనులకు ప్రభు త్వం బిల్లులు చెల్లించడంలో ఆలస్యం చేయడంతో కాంట్రా క్టర్ పనులు పూర్తిచేయలేకపోయారని ప్రచారంలో ఉన్నట్లు తెలిపారు. అటవీశాఖ అనుమతులు లేవనే మిసతో అడవియే లేని శిబ్యాల వంకపై బ్రిడ్జి నిర్మాణం పనులు అర్ధాంతరంగా వదిలేయడం, సుండుపల్లె మండల కేంద్రములో పనులు మొదలు పెట్టకపోవడం కాంట్రాక్టర్ అలసత్వం, రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు ఉదాసీనత, నిధులు చెల్లించడంలో ప్రభుత్వ వైఫల్యంతో ఆ రోడ్డు పనులు ఎక్కడిక్కడ ఆగిపోయినట్లు ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు కాలం దాటి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా రోడ్డు నిర్మాణ పనులు నిలిచి పోయినాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు బి.సి.జనార్ధనరెడ్డిగారే అన్నమయ్య జిల్లా ఇంఛార్జి మంత్రి భాధ్యతలు నిర్వహిస్తూనే చేసినప్పటికి ఆ రోడ్డు నిర్మాణ పనులు విషయంలో పురోగతి లేదని వాపోయారు.రాష్ట్ర అటవీ శాఖ మంత్రిగా,ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ గారు కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత పలుకుబడి గల వ్యక్తి ఉండి కూడా అటవీ శాఖ అనుమతులు సకాలంలో పోందలేక పోవ డంతో ప్రజల్లో ఉన్న ప్రగాఢ విశ్వాసం రోజురోజుకూ సన్నగిల్లక ముందుకే పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో అన్ని విధాలా అనుమతులు పోంది, అవసరం మేరకు నిధులు మంజూరు చేసి, తప్పదు అనుకొంటే కాంట్రాక్టర్ తో చేసుకొన్న ఒప్పందాన్ని రద్దు చేసి, కొత్తగా టెండర్లు పిలిచియైన రోడ్డు నిర్మాణ పనులు సత్వరం పూర్తిచేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.ఆ ప్రక్రియ వల్ల శాశ్వత పనులకు ఆలస్యం జరిగే ప్రమాదం ఉన్నందున తాత్కాలిక ఉపశమనం కోసం నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

---

# రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి

## ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు - 2025ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశిం చారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు - 2025పై సంబంధిత అధికా రులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతుండగా, క్రీడలు సజావుగా నిర్వహిం చేందుకు ఆయా శాఖల అధికారులు సహ కారం అందించాలని, సమన్వయంతో పని చేయాలన్నారు. ఏర్పాట్లలో ఏదైనా సమస్య ఉంటే డిఆర్ఓతో సమన్వయం చేసుకోవాల న్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే ఉద్యో గుల కోసం అన్ని వసతులు కల్పించాలన్నారు. ఉద్యోగులకు అవసరమైన రవాణా సౌకర్యం కల్పించాలని, క్రీడల ప్రారంభ, ముగింపు వేడుకలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఫైర్ మరియు భద్రత ఏర్పాట్లు చేయాలని, తగిన సిబ్బందిని నియమించి ఏరోజుకారోజు చెత్తను తొలగిం చాలని నగర పాలక సంస్థ కమిషనర్, డిపిఓ లకు సూచించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, 108 అంబులెన్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబా టులో ఉంచాలని డిఎంహెచ్ఓని ఆదేశిం చారు. ఆయా శాఖల అధికారులు సమ న్వయం చేసుకొని పనిచేసి రెవెన్యూ క్రీడలను సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసి యేషన్, అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చీఫ్ సెక్రటరీ, సీసీఎల్ఏ, ఉన్నతాధికారులు వచ్చే అవకాశం ఉందని, అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి. రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఆర్డీవోలు కేశవ నాయుడు, వసంత బాబు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, మైన్స్ డిడి ఆదినారాయణ, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిఐసీ జిఎం శ్రీనివాసరావు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, సెక్రటరీ సోమశేఖర్, జేఎన్టీయూ అధికారి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, డిఎస్డిఓ, ఆర్డీటి ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

---

# కుప్పం పట్టణంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



**కుప్పం, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** కుప్పం పట్టణంలో వాల్మీకి జయంతిని స్థానిక టిడిపి నేతలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సన్యాసికి జన్మించిన రత్నాకరుడు అనే వ్యక్తి ఒకసారి అడవిలో తప్పిపోయి ఒక బోయ వాడి పెంపకంలో పెరుగుతూ వేటగాడిగా మారి దోచుకో వడం మొదలుపెట్టాడని అన్నారు. అలాంటి వ్యక్తి ఒకసారి నారద మహర్షిని దోచుకోబోయి తన తప్పిదాన్ని తెలుసుకొని రామనామాన్ని జపిస్తూ సన్యాసాన్ని స్వీకరించి తపస్సు చేయడంతో అతని చుట్టూ పుట్ట (వల్మీకం) ఏర్పడింద న్నారు. దీంతో ఆనాటి నుంచి ఆయన వాల్మీకి మహర్షిగా పేరుగాంచారన్నారు. అంతే కాదు సంస్కృతంలో రామాయణ మహా కావ్యాన్ని రచించి ఆదికవిగా మిగిలా రని తెలిపారు. ఈరోజు ఆయన జయం తిని కుప్పం వాల్మీకి సభ్యుల మధ్య జరుపు కోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఏపీఎస్ఆర్టీసీ, వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టీటీడీ డైరెక్టర్ శాంతారాం కుప్పం పట్టణ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కడ సలహామండలి సభ్యులు రాజకుమార్, వాల్మీకి సంఘం రాష్ట్ర డైరెక్టర్ బాబు నాయుడు, రాష్ట్ర పరిశ్రమలశాఖ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కౌన్సిలర్ సురేష్ నాయుడు,గుడుపల్లి మాజీ జెడ్పిటిసి బేటప్ప నాయుడు, కుప్పం వాల్మీకుల పెద్ద గురువు సురేష్ బాబు, వాల్మీకి కులస్తులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# 14న రాజంపేటలో వాహనాల వేలం : జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్

**రాయచోటి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** అన్నమయ్య జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో ఈనెల 14వ తేదీన రవాణాశాఖ ఆధ్వర్యంలో, ఆర్టీసీ డిపోలో వాహనాల వేలం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా జిల్లా రవాణాశాఖ అధికారి ప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి మాట్లాడుతూ రవాణా శాఖ అధికారులు తమ తనిఖీల్లో పట్టుబడిన వాహనాలను రాజంపేట ఆర్టీసీ డిపోలో ఈనెల 14న ఉదయం 10గంటలకు వేలం కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు అధికారులను సంప్రదించాలని సూచించారు.

---

## ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవం



**ప్యాపిలి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** ప్యాపిలి మండలంలోని వాల్మీకి జయంతిని పురస్కరించు కొని మంగళవారం రోజున దైవానుగ్రహం ఉంటే పామరుడైనా రాముని కథ వ్రాయగలిగే టువంటి పండితుడవు తాడని వాల్మీకి కథ మనకు తెలియజేస్తుంది. ఆచంద్రతారార్కం వన్నె తగ్గని విలువైన మణి రామాయణాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయనకు ప్యాపిలిలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే.బి.దామోదర్ నాయుడు బిజెపి మండల అధ్యక్షులు, బంగి నాగరాజు, పెద్ద పూజల కేశవులు,బాల రంగయ్య, తోప్పెలా శ్రీనివాసులు, పుల్లెం వెంకటేష్ పరంగి వెంకటేశ్, హమాలి యూనియన్ నెంబర్ శ్రీనివాసులు, రంగనాయకులు, లక్ష్మీనారాయణ, హనుమప్ప, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

■రైతు సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఎంపీపీ చీర్ల




**చెన్నూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేయాలని రైతులతో కలిసి రైతు సమస్యలపై ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. చెన్నూరు మండల రైతులు మేజర్ పంట అయినటువంటి వరి సాగుకు ఎక్కువ మొగ్గు చూపుతారని అటు బోరుబావుల కింద, ఇటు కేసి కెనాల్ కింద ఎక్కువగా వరి సాగు చేయడం జరిగిందని అయితే రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక చాలామంది రైతులు ఇబ్బంది పడుతున్నారని, అంతేకాకుండా దళారుల చేతిలో రైతులు ఎక్కువగా నష్టపోతున్నట్లు ఆయన ఈ సమస్యలపై కలెక్టర్ కు విన్నవించుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వరికి మద్దతు ధర క్వింటాకు 2369 రూపాయలు ఉండగా దళారులు 80కేజీల బస్తా ధన్యాన్ని కేవలం 1150రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని దీంతో రైతులు గిట్టుబాటు దరలేక కుదేలవుతున్నారని ఆయన రైతు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా గతంలో ప్రభుత్వహాయాంలోలో ఖరీఫ్ , రబీ సీజన్ల లోని రెండు పంటలకు మద్దతు ధర కల్పించి రైతులు ఆదుకోవడం జరిగిందని ఇప్పుడు కూడా అలాగే ఈ సంవత్సరంలో కూడా రైతులు ఆదుకోవాల్సిందిగా ఆయన కలెక్టర్‌కు విన్నవించుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతులు రామకృష్ణారెడ్డి, గంగాధర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంత్యుత్సవాల్లో గుమ్మనూరు ఈశ్వర్




**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** వాల్మీకి జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని గుంతకల్ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి, ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణ, మండల వాల్మీకి బంధువుల ఆహ్వానం మేరకు పామిడి పట్టణంలో వాల్మీకి జయంతి ఉత్సవాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయనను స్మరించుకోవడం జరిగింది, అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన భోజనాలు కార్యక్రమంలో పాల్గొని స్వయంగా గుమ్మనూరు ఈశ్వర్ భోజనాలు వడ్డించడం జరిగింది అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని వాల్మీకి మహర్షిని కొన్ని యుగాలపాటు గుర్తుంచుకోవడం మనవాల్మీకి జాతి కర్తవమని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈకార్యక్రమంలో పామిడి పట్టణ, మండల వాల్మీకి సోదర సోదరీమణులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు జనసేన నాయకుల సన్మానం




**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువు జనసేన పార్టీ మండల అధ్యక్షులుగా పని చేస్తున్న పూలశివకుమార్‌కి పొత్తులో భాగంగా కొత్త చెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా గోరంట్ల జనసేన పార్టీ తరఫున పూల శివకుమార్ ని శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల అధ్యక్షులు ఎం సంతోష్ కుమార్, సింగల్ విండో డైరెక్టర్ నాగేష్, స్కూల్ చైర్మన్ తిరుపాల్, బాబాజాన్,గాజుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు





**గాండ్లపెంట, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** రామాయణం సృష్టికర్త అయిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గంగాభవాని ఆలయం వద్ద వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంత రం రచయిత, కవి వాల్మీకి రామాయణం కోసం చేసిన కృషిని కొనియాడారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ బాబురావు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు ఆనంద్, అంజి, శివ, ఆదిభయన్న తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్లలో జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు




**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** 73వ జాతీయ వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అటవీశాఖ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు, భాగంగా ప్రకృతిలో వన్య ప్రాణుల యొక్క ప్రాముఖ్యత, మనుగడ మరియు వాటి సంరక్షణలో మానవుని యొక్క పాత్ర గురించి క్షుణ్ణంగా వివరించారు, 1952 లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డ్ ద్వారా వన్యప్రాణుల సంరక్షణ ప్రాంతాలైన నేషనల్ పార్క్స్, టైగర్ రిజర్వ్ మరియు బయోస్పియర్స్ రిజర్వ్ ల సంఖ్యను 600 కు పెంచారు. అదేవిధంగా వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ -1972 అను చట్టాన్ని అమలుపరిచి వన్యప్రాణుల మనుగడకు అండగా నిలిచారు. అంతరించిపోతున్న జీవజాతులైన కలివికోడి, బట్ట మేకల పక్షి మరియు చీతా వంటి వన్యప్రాణుల సంరక్షణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.చంద్రనాయక్, జి.రామక్రిష్ణ, ఎన్.చిన్నప్పయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## గుత్తిలో వాల్మీకి జయంతి

■వేడుకలకు హాజరైన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** గుత్తి పట్టణంలోని కర్నూల్‌రోడ్‌లో గల వాల్మీకి విగ్రహం వద్ద వాల్మీకి సోదరుల ఆధ్వర్యంలో రామాయణ రచయిత ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. వేడుకలకు గుత్తి వాల్మీకి సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. ముందుగా వారికి వాల్మీకి సోదరులు మరియు టీడీపీ నాయకులు, కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన్ను స్మరించుకున్నారు.అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఎన్నో యుగాలు గుర్తుపెట్టు కోవాల్సిన ఒక మహాను భావుడు అని రామాయణాన్ని రచించి రాముడు చరిత్రను యావత్ భారత దేశానికి పరిచయం చేసిన మహోన్నతుడు వాల్మీకి మహర్షి అని ఆయన కేవలం ఒక కులానికి మాత్రమే దేవుడు కాదని అన్ని కులాలు అన్ని మతాలకు సంబంధించినటువంటి మహోన్నమతమైన వ్యక్తి మన వాల్మీకి మహర్షి అని ఆయన చరిత్ర కొన్ని యుగాలు నిలిచి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత గుమ్మనూరు ఈ శ్వర్,మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్,ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన, పిల్లెలి సుధాకర్,పిల్లె లి కృష్ణయ్య,కొనకొండ్ల సూరి,బండగేరు రవి, రైటర్సుంకన్న రామకృష్ణ,మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ సుంకన్న, కోనంగి కృష్ణ,బోర్వెల్ నాగరాజు, జిలాన్, కంబగిరి, మహిళ నాయకురాలు సునీత,శ్రీదేవి, గుత్తి పట్టణం మరియు గుత్తి మండల వాల్మీకి సోదరులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాల్మీకి జయంత్యుత్సవాల్లో గుత్తి మాజీ మార్కెట్ చెర్మన్ శ్రీనివాస్ యాదవ్




**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** గుత్తి మండలం తొండపాడు గ్రామంలో రామాయణ రచయిత వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా తొండపాడు వాల్మీకి సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు గుత్తి మండలం తొండపాడు గ్రామం నందు వాల్మీకి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న గుత్తి మాజీ మార్కెట్ చెర్మన్ మోదే శ్రీనివాస్ యాదవ్ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలలు వేసి ఆయ న్ను స్మరించుకున్నారు. వాల్మీకి సత్య వాల్మీకి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు పడిన కన్నీటి వ్యథలు ఇప్పటికీ చెరగలేదు

### కొత్తచెరువు మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు.. రైతుల అభివృద్ధికి పనిచేయాలి

### రాష్ట్రంలో ఆదర్శ మార్కెట్ యార్డ్ గా కొత్తచెరువు నిలపాలి: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** కూటమి పార్టీల ఐక్యతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కొత్తచెరువు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన కొత్తచెరువు మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఉమ్మడి జిల్లాల జనసేన అధ్యక్షులు అహుడా చైర్మన్ వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ లు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్గా జనసేనకు చెందిన పూల శివప్రసాద్ వైస్ చైర్మన్‌గా టిడిపికి చెందిన సోమగుట్ట ప్రేమ్ నాథ్ రెడ్డితో పాటు 13 మంది డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులు పడిన కష్టాలు కన్నీళ్లు ఇప్పటికీ చెరిగిపోలేదని అవి జ్ఞాపకాలుగా మిగిలిపోతాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 మాసాల్లోనే అనేక సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఇదంతా కూటమి పార్టీల ఐక్యతతోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని గుర్తు చేశారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు రైతుల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు రాష్ట్రంలోనే కొత్తచెరువు మార్కెట్ యార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మహిళలకు ప్రత్యేకంగా సముచిత స్థానం కల్పించి మనోధైర్యం కల్పించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమే అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మద్దతు దారుల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

**రాష్ట్రంలో సూపర్ పాలన : పల్లె రఘునాథ్ రెడ్డి**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమిపాలనతోని రాష్ట్రంలో సూపర్ పాలన సాధ్యమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చిన 15 మాసాల్లోనే నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ద్వారా ఏటా రూ 13 వేలు మంజూరు, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా 20,000 పంట పెట్టుబడి సహాయం కింద తొలివిడతగా ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 7వేల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏటా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికి సుమారు 1,50,000 పైగా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. దేశంలోనే రూ.4వేలు అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల రాష్ట్రం అప్పుల పాలైనప్పటికీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు రెండు కళ్ళులా కొనసాగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో సామాన్యులకు ధరలు అందుబాటులో ఉండేందుకు అన్నిసరుకులు, వస్తువులపై, వాహనాలపై జీఎస్టీని పూర్తిగా తగ్గించారని వీటివల్ల పేదలకు ఖర్చులు బాగా తగ్గి వారి ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని ఆయన కోరారు. పార్టీకి పనిచేసిన వారికి పదవులు లభిస్తాయని అందుకు ఉదాహరణ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గ సభ్యులేనని గుర్తు చేశారు. భవిష్యత్తులో పార్టీకి పనిచేసిన వారికి పదవులు లభిస్తాయిని పని చేయని వారిని పూర్తిగా పక్కన పెడతామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అహుడ చైర్మన్ జనసేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వరుణ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, లాయర్ హరికృష్ణ రామాంజనేయులు, రాయల్ మురళి భవాని రవికుమార్, తదితరులు ప్రసంగించారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా బుద్దల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి కంచి సురేష్ నిజాం మస్తానమ్మ కిలారి శ్రీనాథ్ జ్యోతి జయశ్రీ, సుగుణ గోవర్ధన్ నంజప్ప హైమావతి జయరాం నాయక్ నాగరత్నమ్మ మణికుమారి తదితరులను ఎమ్మెల్యే పల్లె సిందూరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నుంచి టీడీపీ ,బిజెపి, జనసేన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

### బాధ్యతాయుతంగా వందశాతం లక్ష్యాలను సాధించాలి

### లక్ష సాధనలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు - జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** గృహ నిర్మాణ ప్రగతిలో.. జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు బాధ్యతాయుతంగా చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఇందుకు గృహ నిర్మాణ లక్ష్యాలను వందశాతం సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో.. గృహ నిర్మాణ సంస్థ అధికారులతో గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతి, లక్ష్యాల సాధనపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు లక్ష్య సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో గృహ నిర్మాణ వివరాలు సేకరించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం సాయంత్రం గృహ నిర్మాణ సంస్థపై రెగ్యులర్‌సమీక్ష జరుపుతూ పురోగతిని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను వెంటనే నివేదించాలన్నారు,కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వారీగా... ఇంటి స్థలం లేనివారు, స్థలం ఉండి ఇల్లు మంజూరు అయినవారు, ఇల్లు మంజూరు అయినా కట్టని వారి జాబితాలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. రామగిరి, కదిరి అర్బన్, గోరంట్ల, ధర్మవరం అర్బన్, పెనుగొండ, సోమందేపల్లి, కనగానపల్లి మండలాల్లో జీరో పురోగతి ఉన్నందున వచ్చే వారంలోగా గణనీయమైన ఫలితాలు చూపాలని, లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని సంబంధిత గృహ నిర్మాణ అధికారులను హెచ్చరించారు. అదనపు నిధులు పొందిన లబ్ధిదారులు (ఎస్సీ ఎస్టీలకు రూ.50,000, ఎస్సీలకు రూ.75,000) ఇళ్లను తక్షణమే పూర్తి చేయాలని, ఈమేరకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తయిన ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి కే. వెంకటనారాయణ, ధర్మవరం డివిజన్ ఇంజనీరు లక్ష్మీ నారాయణమ్మ, పుట్టపర్తి, రాప్తాడు, పెనుగొండ, ధర్మవరం ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు జి.శ్రీనివాస్, బి.శంకర్‌లాల్, బి.శివకుమార్, ఎన్.వెంకటేశ్వర్లు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐపై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన ప్రజా సంఘాలు



**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** గుత్తి పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీజేఐ బి.ఆర్.గవాయిపై సీనియర్ న్యాయవాది, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు రాకేష్ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పలువురు ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు సంఘటితమై ఆందోళన తెలిపారు. రాకేష్ తనకు ఉన్న స్థానం,హోదా మరిచిపోతూ దేశ అత్యున్నత న్యాయ స్థానం అధిపతి గవాయిని బూటుతో కొట్టే ప్రయత్నం చేయడం హేయమైన చర్యగా అన్ని వర్గాలవారు పేర్కొన్నారు. ఈ చర్యను సనాతన ధర్మం పేరుతో సామాజిక న్యాయాన్ని కించపరిచే కుట్రగా అభివర్ణించారు. ఇది వ్యక్తిగత దాడి కాదు.. ఇది వ్యవస్థపైనే దాడి. రాకేష్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే, దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు మొదలవుతాయని ఆందోళనకారులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బహుజన సమాజ్ వాది పార్టీ, భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ఎమ్మార్పీఎస్, కులవివక్ష పోరాట సమితి తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా జి.రామదాసు, షఫీ, విజయ్, మల్లికార్జున, బండల రామాంజనేయులు, అడవి రాముడు, రమేష్, వెంకట్‌రాముడు వంటి నాయకులు ప్రసంగిస్తూ సంఘ వ్యవస్థల పరిర క్షణకు ప్రజలు గళమెత్తాలని పిలుపునిచ్చారు.

# హానెస్ట్ ఎమోషన్స్ ఉన్న సినిమా



పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈనెల 17న ఈ సినిమా విడుదల కాన్ను సందర్భంగా డైరెక్టర్ నీరజ కోన మీడియాతో ముచ్చటించారు. నాకు స్కూల్ డేస్ నుంచి రైటింగ్ ఇష్టం. పోయెట్రీలో ఒక పుస్తకం కూడా పబ్లిష్ చేశాను. నానిలాంటి స్నేహితులు చాలా సపోర్ట్ చేశారు. ఒక దశలో సినిమాకి కథ రాయగలనే నమ్మకం కుదిరింది. అలా రాసుకున్న కథల్లో ఒకటి.. 'తెలుసు కదా'. నేను సినిమాలకి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేయలేదు. దాదాపుగా వంద సినిమాలకి కాస్ట్యూమ్ డిజైన్ చేశాను. 'పులి మేక' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నితిన్‌ని కలిసాను. అప్పుడు ఈ ఐడియా చెబితే, ఈ కథకు సిద్దు అయితే బాగుంటుందని చెప్పారు. సిద్దుకి కథ చెబితే, సింగిల్ సిట్టింగ్‌లో ఓకే చేశారు.

అది నా జీవితంలో మర్చిపోలేని మూమెంట్. ఇది ఒక లవ్ స్టోరీ. ప్రేమ కథతో పాటు ఒక కాంప్లెక్స్ సిటీ కూడా ఉంది. ఇది క్యారెక్టర్ డ్రివెన్ స్టోరీ. ఇందులో మూడు క్యారెక్టర్స్ కూడా చాలా స్ట్రాంగ్‌గా ఉంటాయి. ప్రతి క్యారెక్టర్ హానెస్ట్‌గా ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ ఎమోషనల్‌గా మీకు కనెక్ట్ అవుతుంది. సిద్దు అద్భుతమైన పెర్ఫార్మర్. వరుణ్ క్యారెక్టర్‌లో మెస్మరైజ్ చేశారు. శ్రీనిధి చేసిన రాగ చాలా కాంప్లెక్స్ క్యారెక్టర్. అంజలి క్యారెక్టర్‌లో రాశి చాలా అద్భుతంగా నటించింది. తనది చాలా యూనిక్ క్యారెక్టర్. తమన్ మ్యూజిక్ మా సినిమాకి బ్యాక్ బోన్. పాటలన్నీ మంచి హిట్ అయ్యింది. రాబోతున్న పాటలు కూడా అద్భుతంగా ఉంటాయి. నిర్మాతలు విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ సపోర్ట్‌ని మర్చిపోలేను. ఎక్కడా రాజీపడకుండా సినిమా నిర్మించారు. ఒక హార్డ్ హిట్టింగ్ లవ్ స్టోరీ చేయబోతున్నా. త్వరలోనే ఎనౌన్స్ చేస్తాం.



# ఆర్‌పీఎఫ్ అధికారిగా రవితేజ

రవితేజ, శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈనెల 31న ఈ సినిమా థియేటర్లలోకి అడుగుపెట్టనుంది. విడుదల తేదీ సమీపిస్తుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా సుమతో కలిసి ఒక ఉల్లాసమైన, వినోదాత్మక సంభాషణలో చిత్ర బృందం పాల్గొంది. ఈ సినిమా ఎంత ప్రత్యేకమైనదో తెలిపేలా వీరి సంభాషణ సాగటం విశేషం. రవితేజ మాట్లాడుతూ, 'ఈ సినిమాలో ఆర్‌పీఎఫ్(రైల్వే పోలీస్ ఫోర్స్) అధికారిగా నటించాను.

ఇది నా సినీ ప్రయాణంలో సరికొత్త, ప్రత్యేకమైన పాత్ర. దర్శకుడు భాను భోగవరపు అద్భుతంగా తీస్తే, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అత్యద్భుతంగా సంగీతాన్ని అందించారు. వినోదం, మాస్ అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాలతో ఈ సినిమా ఉంటుంది' అని అన్నారు. 'రవితేజతో కలిసి నటించడం చాలా ఆనందకరమైన అనుభవం. ఈ సినిమాలో సైన్స్ టీచర్‌గా, శ్రీకాకుళం యాసలో మాట్లాడే పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తాను. నా మునుపటి పాత్రలకు పూర్తి భిన్నంగా ఇది ఉంటుంది. స్క్రిప్ట్ చదివినప్పుడే బాగా నవ్వుకున్నాను. ఇక సెట్‌లో దానిని ప్రదర్శించే సమయంలో ఆ నవ్వులు రెట్టింపు అయ్యాయి' అని నాయిక శ్రీలీల చెప్పారు.

# నవ్వించే 'మిత్ర మండలి'



నిర్మాత బన్నీ వాస్ స్థాపించిన బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ పతాకాలపై రూపొందిన చిత్రం 'మిత్ర మండలి'. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా.విజయేందర్ రెడ్డి తీగల నిర్మాతలు. సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహించారు. ప్రియదర్శి, నిహారిక ఎన్ఎమ్, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం దీపావళి కానుకగా ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. హైదరాబాద్‌లోని ఏఏఏ సినిమాస్‌లో ఈచిత్ర ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. 'లిటిల్ హార్ట్స్' చిత్ర బృందం ఈ వేడుకలో పాల్గొని, ట్రైలర్ ఆవిష్కరణ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

హీరో ప్రియదర్శి మాట్లాడుతూ,'థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులు సంతోషంగా నవ్వుకొని బయటకు వెళ్ళాలనే ఉద్దేశంతో ఈ సినిమా చేశాము. జాతిరత్నాలకు రెట్టింపు నవ్వులు పంచి, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇవ్వబోతున్నాం' అని అన్నారు. 'ఇందులో నా పాత్రకు చాలా ప్రాధాన్యముంటుంది. మొదటి సినిమాలోనే ఇంత మంచి పాత్ర రావడం సంతోషంగా ఉంది' అని నిహారిక ఎన్ఎమ్ చెప్పారు. సమర్పకులు బన్నీ వాస్ మాట్లాడుతూ, 'మూడు నెలల క్రితం 'లిటిల్ హార్ట్స్' టీమ్ తమ సినిమాని విడుదల చేయమని నా దగ్గరకు వచ్చారు. ఇప్పుడు ఈ సినిమా ట్రైలర్ ఈవెంట్ కోసం నేను వాళ్ళని పిలిచాను. ఇది నిజమైన విజయం అంటే. ఇది చాలా మంచి కథ. ఈ సినిమా అందరినీ నవ్విస్తుంది' అని అన్నారు.



## ఇండియాతో సిరీస్..

# వన్డే, టీ20 సిరీస్‌కు జట్లను ప్రకటించిన ఆసీస్



**హైదరాబాద్:** ఇండియాతో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా తమ జట్లను ప్రకటించింది. గాయం నుంచి కోలుకుంటున్న ప్యాట్ కమ్మిన్స్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయలేదు. ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌కు మిచెల్ మార్ష్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి ఇండియా, ఆస్ట్రేలియా మధ్య తొలి వన్డే జరగనున్నది. వన్డే జట్టులో ఆస్ట్రేలియా కొన్ని మార్పులు చేసింది. వన్డే స్క్వాడ్ నుంచి లబుషేన్‌ను తప్పించింది. అతని స్థానంలో మాథ్యూ రెన్‌షాను తీసుకున్నది. రెన్‌షా ఇప్పటి వరకు ఆస్ట్రేలియా తరపున 14 టెస్టులు ఆడాడు. అయితే 2022 పాకిస్థాన్ టూరులో అతను వన్డే జట్టులో ఉన్నా.. ఇంకా అరంగేట్రం చేయలేదు. కమ్మిన్స్ లేకపోవడంతో.. మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ ప్రధాన బౌలర్ల పాత్రను పోషించనున్నారు. వీరితో పాటు పేస్ బౌలింగ్ బృందంలో గ్జావియర్ బార్ట్‌లెట్, బెన్ ద్వార్షియస్ ఉన్నారు. బ్యాటర్ రెన్‌షా గత సీజన్‌లో క్వీన్స్‌ల్యాండ్ తరపున భారీగా పరుగులు సాధించాడు. అతను 50 సగటుతో 350 రన్స్ చేశాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో 80, 106, 62 రన్స్ స్కోర్ చేశాడు. పెర్త్‌లో జరగనున్న ఫస్ట్ వన్డే మ్యాచ్‌కు అలెక్స్ క్యారీ దూరం కానున్నాడు. అక్టోబర్ 15వ తేదీన ఓవల్‌లో జరగనున్న షీఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. మణికట్టుకు సర్జరీ కావడం వల్ల గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను టీ20 సిరీస్‌ను తప్పించారు. తొలి రెండు టీ20 లకు మాత్రమే ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. ఇండియాతో మొత్తం మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి.

**వన్డే జట్టు:** మిచెల్ మార్ష్, గ్జావియర్ బార్ట్‌లెట్, అలెక్స్ క్యారీ, కూపర్ కన్నోలీ, బెన్ ద్వార్షియస్, నాథన్ ఎల్లిస్, కెమరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్,జోష్ ఇంగ్లిష్, మిచెల్ ఓవన్, మాథ్యూ రెన్‌షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

**టీ20 జట్టు:** మిచెల్ మార్ష్, సీన్ అబాట్, గ్జావియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షియస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహనెమన్, మిచెల్ ఓవన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

# లింథోయ్ కాంస్య వెలుగు

**ప్రపంచ జూనియర్ జూడో పోటీలు**




భారత యువ జుడోకా లింథోయ్ చానంబమ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. పెరులోని లిమా వేదికగా జరుగుతున్న ప్రపంచ జూనియర్ జూడో చాంపియన్‌షిప్స్‌లో లింథోయ్ కాంస్య పతకం గెలిచింది. జూనియర్ ప్రపంచ చాంపియన్‌షిప్స్ చరిత్రలో భారత్ తరపున పతకం నెగ్గిన తొలి క్రీడాకారిణిగా లింథోయ్ రికార్డు నెలకొల్పింది. 19 ఏండ్ల ఈ మణిపూర్ అమ్మాయి తొలుత నిరాశ పరిచినా.. ఆ తర్వాత రెపిచేజ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కాంస్య పోరుకు అర్హత సాధించింది. మహిళల 63 కిలోల కాంస్య పోరులో నెదర్లాండ్స్ జూడోకా జోనీ గిలెన్‌ను ఓడించి లింథోయ్ బ్రాంజ్ మెడల్ సాధించింది.

# థండర్‌బోల్ట్స్ బోణీ

**- కొచ్చిపై కోల్‌కత ఘన విజయం - ప్రైమ్ వాలీబాల్ లీగ్ 4**



ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) నాలుగో సీజన్ లో కోల్‌కత థండర్‌బోల్ట్స్ అదరగొట్టింది. మంగళవారం హైదరాబాద్‌లోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో కోల్‌కత థండర్‌బోల్ట్స్ 3-1 (12-15, 15-13, 15-6, 19-17)తో కొచ్చి బ్లూ స్పైకర్స్‌పై అద్భుత విజయం సాధించింది. సర్వ్, స్పైక్స్‌లో రెచ్చిపోయిన కోల్‌కత థండర్‌బోల్ట్స్ సీజన్లో బోణీ కొట్టింది. కోల్‌కత విజయంలో కీలక పాత్ర పోషించిన పంకజ్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. కొచ్చి బ్లూ స్పైకర్స్ ఆటగాడు హేమంత్ పవర్‌ఫుల్ సర్వీసులతో మెరువగా ఆ జట్టు మ్యాచ్‌ను దూకుడుగా మొదలెట్టింది. ఇరు జట్ల డిఫెన్స్ పటిష్టంగా ఉండటంతో పాయింట్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. కొచ్చి సెట్టర్ బైరాన్ తెలివైన పాస్‌లతో కోల్‌కతను ఒత్తిడిలోకి నెట్టి తొలి సెట్‌లో సొంతం చేసుకునేలా చేశాడు. రెండో సెట్ నుంచి కోల్‌కత అసలు ఆట మొదలుపెట్టింది. కెప్టెన్ అశ్వల్ రారు, పంకజ్ శర్మ పదునైన స్పైక్‌లతో కొచ్చి కోర్టులో అలజడి సృష్టించారు. అభిషేక్ సూపర్ సర్వ్‌తో ఆకట్టుకున్నా అనవసర తప్పిదాలు కొచ్చి జట్టుకు ప్రతికూలంగా మారాయి. కొచి తప్పిదాలను సొమ్ముచేసుకున్న కోల్‌కత రెండో సెట్‌ను ఖాతాలో వేసుకుంది. మూడో సెట్‌లో కోల్‌కత పూర్తి ఆధిపత్యం చెలాయించింది. మిడిల్ జోన్‌లో మాటిన్ అద్భుతంగా రాణించడంతో కొచ్చి తేలిపోయింది. ఈ సెట్‌ను కోల్‌కతా 15-6తో సునాయాసంగా కైవసం చేసుకుంది. నాలుగో సెట్ నువ్వానేనా అన్నట్టు సాగింది. కొచ్చి చివరి వరకు పోరాడినప్పటికీ, కీలక సమయంలో మాటిన్ అద్భుతమైన బ్లాక్‌తో కోల్‌కతాకు 19-17తో సెట్‌తో పాటు మ్యాచ్‌ను కూడా అందించాడు.

Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in



# గొప్ప రచయిత వాల్మీకి మహర్షి

**వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి - పుట్టపర్తిలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**





**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** వాల్మీకి మహర్షి గొప్ప రచయిత అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తిలోని అబ్దుల్ కలాం షాదిమహల్ లో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్లు, వాల్మీకి కుటుంబ సభ్యులు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి గొప్ప ఆదికవి అని కొనియాడారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేకతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని కులాలను మతాలకు సముచిత స్థానం కల్పించినట్లు తెలిపారు. 7000 సంవత్సరాల క్రితం వాల్మీకి రచించిన రామాయణ కావ్యం ఇప్పటికీ సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చిందన్నారు. బోయ కుటుంబంలో జన్మించిన రత్నాకర్ తనజీవితమలో ఒక వేటగాడిగా, ఒక దొంగగా.. ఆ తర్వాత ఒక వాల్మీకి మహర్షిగా జీవితాన్ని మార్చుకున్నాడని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యంలో రామునికి హనుమంతుడు ఒక మంచి స్నేహితుడిగా విశ్వస్వనీయుడిగా ఎలా ఉండాలో తెలియజేశారు, అలాగే రాముడు లక్ష్మణుడు సోదరులుగా కలసి మెలసి జీవితాన్ని ఎలా కొనసాగించాలో ప్రతి సోదరులకు ఒక మార్గదర్శిగా నిలిచారు, శ్రీరాముడు ఆయన సతీమణి సీత నిజ జీవితంలో భార్య ఎలా ఉండాలి భర్త ఏ విధంగా ఉండాలో ఈ రామాయణ కావ్యం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా రామాయణం నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడే అవకాశం తనకు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అందుకు వాల్మీకి కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి బోయ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి యుగ పురుషుడని కొనియాడారు. రామాయణంలో శ్రీరామచంద్రుడి పాలన ఎలా సాగిందో వాల్మీకి మహర్షి రామాయణ కావ్యం ద్వారా సమాజానికి చక్కని సందేశాన్ని ఇచ్చారన్నారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి చరిత్రలో స్థిరస్థాయిగా చిరంజీవిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే వాల్మీకులను ఎస్టీల్లోకి చేర్చాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. వాల్మీకి బోయ కులస్తులకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలని కోరారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో వాల్మీకి బోయ కమ్యూనిటీ భవన నిర్మాణానికి విగ్రహం ఏర్పాటు చేయాలని బోయ వర్గానికి చెందిన వాల్మీకి సంఘ సభ్యులు కోరారు.జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ , మహర్షి వాల్మీకి జీవితం నేటి యువతరానికి ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. మార్చి వాల్మీకి ఒక గొప్ప ఆది కవి యుగపురుషుడు అని కొనియాడారు. వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శప్రాయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు ,వాల్మీకి (బోయ)సంఘానికి చెందిన సభ్యులు ,బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బుక్కపట్నం లోలి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా బుక్కపట్నం మండల కేంద్రంలో వాల్మీకి కమ్యూనిటీ భవనంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు.

**కొత్త చెరువులో..**

కొత్తచెరువు మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చిందన్నారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి వెంట స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు వాల్మీకి బోయకులస్తులు తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ ప్రగతి అవార్డులు


## 2025లో మొదటి స్థానం కైవసం చేసుకున్న గుత్తి మున్సిపాలిటీ



**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** గుత్తి మున్సిపాలిటీ- జిల్లా స్థాయి లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ గుత్తి కా ర్యక్రమాల ప్రగతి అవార్డులు - 20 25 లో మొదటి స్థానం కైవసం చే సుకున్న శుభ సందర్భాన జిల్లా జిల్లా కలెక్టర్, అనంతపురం వారి నుండి అవార్డు పొందిన స్వచ్ఛ వారియర్ తపిల సుంకన్న,పట్ట ణ ఆరోగ్య విభాగపు డ్రైవర్ ను మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా,శానిటరీ ఇన్స్పెక్టర్ మ హబూబ్ భాషా,మేనేజర్ రాంబా బు,ఆర్.ఓ సతీష్ కమలాకర్,శా లువా కప్పి శుభాకాంక్షలు తో ప్ర శంశలు తెలిపారు.ఈ సందర్భం గా కమీషనర్ బి.జబ్బార్ మియా గుత్తి మున్సిపాలిటీ కి అవార్డు రా వడం చాలా గర్వకారణంగా ఉన్న దన్నారు.మన మున్సిపాలిటీకి అ వార్డు వరించుటలో కృషి చేసిన ప్రతి మున్సిపల్ వర్కర్ కు,సచి వాలయ సిబ్బందికి,మున్సిపల్ సిబ్బందికి, అధికారులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు కేటాయించిన స్వచ్ఛ ఆంధ్ర విధు ల మార్గదర్శలలో అత్యుత్తమ ప్ర గతి కనబరచి కేంద్ర రాష్ట్ర స్థాయి లో గుర్తింపు తెచ్చున్న సుంకన్నకు కేకు తినిపించి అభినందనలు తెలిపారు. అనంతరం అవార్డు గ్ర హీత సుంకన్న మాట్లాడుతూ గు త్తికి వచ్చిన ఈ అవార్డును ము న్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మి యాకి రావాల్సింది అన్నారు,క మీషనర్ ప్రతిరోజు ఉదయం మా శానిటరీ ఇన్స్ పెక్టర్ తో కలిసి మా కు విధి నిర్వహణ లో సలహాలు సూచనలు ఇస్తూ మమ్ములను కా ర్మికులుగా కాకుండా శ్రేయోభిలా షులు చూసుకుంటూ పనులను సక్రమంగా నెరవేర్చే విధముగా మా వెన్నంటి ఉంటూ మన గుత్తికి అవార్డు రావుటలో వారి కృషి ఎంతో ఉందని తెలిపారు.నాకు వ చ్చిన ఈ అవార్డును గుత్తి మున్సి పల్ కార్మికులకు అంకితమిస్తు న్నానని నా అవార్డుకు మున్సిపాలిటీ పనులలో నాకు సహక రించి అవార్డు వచ్చేలా సహకారం అందించిన నా సహచర కార్మికు లందరికి, సెక్రెటరీలకు,మున్సిపల్ సిబ్బందికి,శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషాకి,కమీషనర్ బి.జబ్బార్ మియాకి కృతజ్ఞతలు తెలుపుతున్నని తపిల సుంకన్న తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలు, వర్కర్లు పాల్గొన్నారు.

# గోరంట్లలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు





**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గోరంట్ల పట్టణం లోని బస్టాండ్ కూడలిలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద శ్రీ వాల్మీకి చిత్రపటానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు సీఐ బోయ శేఖర్, ఎంపిడిఓ కమలా బాయి లు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు,అలాగే గోరంట్ల మండల వాల్మీకి కులస్తులు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, వాల్మీకి విగ్రహ దాత నిమ్మల శ్రీధర్,రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కురుమాల జయరామ్, సింగిల్ విండో చైర్మన్లు రవి మోహన్, బెల్లాల చెరువు చంద్ర, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబెర్ షేక్ అజ్మతుల్లా, చింతా బాస్కర్ రెడ్డి,కసిరెడ్డి పల్లి రాజా రెడ్డి, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, మామిడికాయల హరిప్రసాద్, స్టోర్ డీలర్స్ రమేష్, మల్లేష్, కసిరెడ్డిపల్లి సూరి, శంకర, శింగిరెడ్డి పల్లి శ్రీకాంత్, గంగంపల్లి సుబహాన్, వాల్మీకి సోమశేఖర్, లక్ష్మీ నరసు, రంగనాథం,నరసింహులు, వేణు, కోలన్న రవి, జయ,కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన




**కనేకల్లు, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** ఈ భూమి మీద జీవించడానికి మనసులకి ఎలా అయితే హక్కు ఉందో అలాగే వన్యప్రాణాలను కూడా జీవించే హక్కు ఉంది వన్యప్రాణులను కాపాడే బాధ్యత మనందరి పైన ఉందని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి అన్నారు. కనేకల్ మండలం కనేకల్ క్రాస్ నందుగల డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ వృక్ష సంరక్షణపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1972 యాక్ట్ ప్రకారం ఎవరైనా అడవుల్లోని జంతువులను సంహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి అన్నారు. ఈ భూమి మీద మనుషులకు ఎలా అయితే జీవించే హక్కు ఉందో జంతువులకు కూడా అలాగే జీవించే హక్కు ఉంది. ఈనాడు అడవులను చెట్లను న్యాసనం చేస్తూ వన్యప్రాణులు అంతరించిపోతున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ జాతులు సంరక్షణ కోసం సీత అనే వన్యపురాని సంతతి అభివృద్ధి కోసం విదేశాల నుండి తెచ్చి సంతతి అభివృద్ధి పరుస్తున్నారు అన్నారు. నేటి పిల్లలు రేపటి బావి పౌరులు కాబట్టి వృక్ష సంపదని ఎలా కాపాడుకోవాలి దీనివలన ఉపయోగాలు అనార్థాలు వన్యప్రాణులను ఎలా కాపాడుకోవాలి అనే వాటిపై పూర్తిగా అవగాహన కలిగినప్పుడే రాబోయే భవిష్యత్తులో అడవులు వన్యప్రాణులు అంతరించిపోకుండా ఉంటాయన్నారు. అడవుల్లో ఉన్న ఏ ప్రాణి కైనా హాని కలిగించిన చంపిన చట్టపరంగా శిక్ష అమలు అవుతుంది అన్నారు. వన్యప్రాణులను కాపాడుకోవాలి వృక్ష సంపదను కాపాడుకోవాలని అన్నా నినాదంతో నేటి యువత ముందుకు పోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట నాయుడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహబూబ్ బాషా వైస్ ప్రిన్సిపాల్ రాజేష్ రామకృష్ణ నాయక్ డిడి తిరుపతయ్య ఫారెస్ట్ ఇబ్బంది గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పనిముట్లపై రైతులకు అవగాహన కల్పించండి

- ఈక్రాప్ బుకింగ్ చేయని రైతుల సమస్యలు పరిష్కరించండి
- గోరంట్ల మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్




**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్ల సబ్సిడీ పథకాలపై రైతులకు సరైన అవగాహన లేక నష్టపోతున్నారని ఆర్బికే సిబ్బంది మరియు వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన పెంచి సబ్సిడీ పనిముట్లు అందించాలని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. ఎంపీపీ ప్రమీల మూర్తి అధ్యక్షతన ఎంపీడీవో కమలపై ఆధ్వర్యంలో గోరంట్ల మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ద్వారా పీఎం కిసాన్ ఈ కేవైసీ మరియు ఈక్రాప్ బుకింగ్ తదితర సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని ఏవో శంకర్ నాయక్ దృష్టికి తెచ్చారు, దీంతో సమస్యలు పరిష్కరిస్తామని ఇప్పటికే మంత్రి ఆదేశాలతో మండలం కేంద్రంలో ప్రత్యేక గ్రీవెన్స్ పెట్టి సమస్యలు పరిష్కరించామని ఇంకా ఉన్న పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతులు కూడా ఏ సమస్యలు ఉన్న మండల వ్యవసాయ శాఖ అధికారి దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. అలాగే అజెండా అంశాల వారీగా సంబంధిత శాఖల అధికారులతో ప్రగతి నివేదికల ద్వారా సమీక్షించారు. మండల సర్వసభ సమావేశంలో తహసిల్దార్ మారుతి, రాష్ట్ర హస్త కళా డైరెక్టర్ సోమశేఖర్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మమ్మ, ఏపీఎం బాబ్జి ఏ ఈ లక్ష్మీ శ్రీనివాస్, ఏపీవో నాగిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, సహకార సంఘం చైర్మన్లు చంద్రమూరి గోపాల్ రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, శంకర్ రెడ్డి,పాయల రమణ, సర్పంచ్ సరోజ నాగే నాయక్,తోపాటు వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 10న అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 7:** అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 10న శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా నందలి అన్ని గ్రామాలు మండలాలు మరియు మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని ఐసీడీఎస్ పీడీ ప్రమీల మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు,ఇందులో భాగంగానే ప్రతి సచివాలయం పరిధిలోని పాఠశాల నందు బాలుల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత, అనీమియా, విద్య యొక్క ప్రాధాన్యత, ఫైనాన్షియల్ లిట్రసి, నాయకత్వ లక్షణాలు మొదలగు వాటిపైన పాఠశాలలో ఉండే పిల్లలకు ఎస్సే కాంపిటీషన్స్ ఎలక్యూషన్ స్పోర్ట్స్ కల్చరల్ ఆక్టివిటీల నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో విజేతలను మండల స్థాయిలో 10వ తేదీ జరిగే ప్రోగ్రాంలో బహుమతులు డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తేదీ నందు కిషోర్ వికాసం సంబంధించిన 12 అంశాలు గురించి పిల్లలకు అవగాహన కల్పిస్తూ బాలిక యొక్క విశిష్టతను తెలియజేయడం జరుగుతుందన్నారు, అందులో భాగంగా

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI )